# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 86 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 17 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 86 17-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


### భూవివాదాల పరిష్కారానికి నక్షా కార్యక్రమం: నారాయణ



**అమరావతి:** రెవెన్యూ రికార్డుల అమలు, భూవివాదాల పరిష్కారానికి నక్షా కార్యక్రమం నిర్వహించున్నట్లు ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. భూరికార్డుల డిజిటలైజేషన్‌పై నిర్వహించిన జాతీయస్థాయి కార్యశాలలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. పట్టణాల్లో పారదర్శక, సమర్థ పాలన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "పైలట్ ప్రాజెక్టు కింద దేశంలోని 152 మున్సిపాలిటీల్లో భూసర్వే చేస్తారు. ఏపీలో 10 మున్సిపాలిటీలు ఎంపికయ్యాయి. 9.5 లక్షల ఆస్తులను సర్వే చేసి డిజిటలైజేషన్ చేస్తారు. ఇప్పటికే 8 మున్సిపాలిటీల్లో ఏరియల్ సర్వే పూర్తయింది. నక్షా పూర్తయితే ఆస్తుల వివాదాలకు చెక్ పెట్టొచ్చు"అని మంత్రి నారాయణ అన్నారు.





# మళ్లీ పంజా విసురుతున్న కరోనా..



న్యూఢిల్లీ మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆసియాలోని పలు దేశాల్లో కరోనా వైరస్ మరోసారి పంజా విసురుతోంది. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్, సింగపూర్ నగరాల్లో కోవిడ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని అక్కడి ఆరోగ్య అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ పరిణామం ఆసియా వ్యాప్తంగా ఆందోళనలకు దారితీస్తోంది. హాంగ్‌కాంగ్‌లో ప్రస్తుతం వైరస్ కేసులు 'చాలా ఎక్కువగా' ఉన్నాయని నగర ఆరోగ్య పరిరక్షణ కేంద్రంలోని అంటువ్యాధుల విభాగం అధిపతి అల్బర్ట్ స్థానిక మీడియాకు తెలిపారు. ఇటీవల కాలంలో హాంగ్‌కాంగ్‌లో

- తరువాయి 2లో..

- హాంకాంగ్, సింగపూర్‌లో మళ్లీ విజృంభిస్తున్న కేసులు
- ఆసియాలో మళ్లీ కోవిడ్ అలజడి.. పలు దేశాల్లో పెరుగుతున్న కేసులు
- హాంగ్‌కాంగ్‌లో ఏడాది గరిష్ఠానికి చేరిన కేసులు.. మరణాలు
- సింగపూర్‌లోనూ భారీగా పెరిగిన కేసులు.. ఆసుపత్రి చేరికలు
- ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడమే కారణమని ఆరోగ్య నిపుణుల అంచనా
- వేసవిలోనూ వైరస్ వ్యాప్తి చెందుతుండటంతో అప్రమత్తత అవసరం

## క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే

# మా విజన్..



- భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి రెన్యూ!
- చంద్రబాబు నేతృత్వంలో ఏపి క్లీన్ ఎనర్జీలో ట్రెండ్ సెట్ చేస్తోంది
- కలలు కనడమేకాదు... భారీ పెట్టుబడులతో వాటిని సాకారం చేస్తున్నాం
- 8నెలల వ్యవధిలోనే క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించాం
- త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి రాబోతోంది
- రూ.22వేలకోట్ల రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ కు నారాలోకేష్ శంకుస్థాపన
- సోలార్, విండ్ పవర్ ల ఏర్పాటుకు రాయలసీమ ప్రాంతం అనుకూలం: రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అనంతపురం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈ రోజు రెన్యూపవర్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మేం వేస్తున్న పునాదిరాయి... భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి లాంటిదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ స్థాపించనున్న రూ.22వేలకోట్ల విలువైన 4.8 గిగావాట్ల హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం...

- తరువాయి 2లో..

### జాతీయ భద్రత కోసం

# జనసేన సర్వమత ప్రార్థనలు

### పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపిన పవన్



అమరావతి మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంతో.. జాతీయ భద్రత కోసం జనసేన పార్టీ సర్వమత ప్రార్థనలు నిర్వహించినట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈమేరకు ఆయన తాజాగా ఎక్స్ లో పోస్టు చేశారు. జమ్మూ %ు% కాశ్మీర్, పహాల్గంలో జరిగిన ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కదిలించింది. ఇలాంటి సమయంలో "ఆపరేషన్ సిందూర్" ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్తాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను ప్రదర్శించి, భారత్ కు రక్షణ కవచంలా నిలచిన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారత దేశానికి, రక్షణ బలగాల రక్షణ కోసం తమిళనాడు లోని దేవ సేనాని శ్రీ సుబ్రమణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రమణ్య స్వామి

- తరువాయి 2లో..

# దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

### ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, మన్యం, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు

- 2 రోజుల్లో మధ్య బంగాళాఖాతంలో నైరుతి రుతుపవనాలు
- రాష్ట్రంపై కొనసాగుతోన్న ఉపరితల ఆవర్తనాల ప్రభావం

అమరావతి మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌కు భారీ వర్ష సూచన ఉందని చెబుతోంది వాతావరణ శాఖ.. దక్షిణ కోస్తా, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ముఖ్యంగా ప్రకాశం, అల్లూరి సీతారామరాజు, మన్యం, ఏలూరు జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.. ఇక, రెండు రోజుల్లో మధ్య బంగాళాఖాతంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించబోతున్నాయి.. మరోవైపు, రాష్ట్రంపై ఉపరితల ఆవర్తనాల ప్రభావం కొనసాగుతోంది.. వీటి ప్రభావంతో.. వచ్చే ఐదు రోజుల పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని.. గంటకు 40- 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించింది..



అయితే, ఆంధ్రప్రదేశ్‌లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి.. కొన్ని చోట్ల వర్షాలు దంచికొడుతుంటే.. మరికొన్ని చోట్ల ఎండలు మండిపోతున్నాయి.. జంగమేశ్వరపురంలో 41 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.. వచ్చే ఐదురోజులు సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.. ఇక, గత 24 గంటల్లో గుంటూరులో అత్యధికంగా 10 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా.. బాపట్ల 9.5, అమలాపురం 83.8, గుడివాడ 82.8, లామ్, సత్తెనపల్లిలో 6.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ప్రీ మాన్ సూన్ ప్రారంభమైనట్లు విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం నిర్ధారించింది..



### నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు..

### వల్లభనేని వంశీకి

# 14 రోజులు రిమాండ్

నూజివీడు మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అతడి అను చరుడు మోహన్ రంగారావుకు కూడా రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఏలూరు జిల్లా బాపులపాడు మండ లంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు వీరిపై కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. ఈనెల 29 వరకు రిమాండ్ విధించడంతో పాటు పీటీ వారెంట్‌కు అనుమతిచ్చింది.

# సంపాదకీయం

## 'అదిగో పులి... ఇదిగో తోక'..

### ఎంత రెచ్చగొడితే అంత!

**గత వారం ఘటనలూ, పరిణామాలూ చూస్తే 'అదిగో పులి... ఇదిగో తోక' సామెత గుర్తుకొస్తోంది. విహారయాత్రలకు వెళ్లిన వారిని ఊచకోత కోసిన దుర్మార్గం ఎవరైనా ఖండించవలసినది, కన్నీరు కార్చవలసినది. నేరస్థులను పట్టుకుని, విచారించి, కఠినంగా శిక్షించమని కోరవలసినది. ఆ దుర్మార్గానికి కారకులైన వారిని పొరుగుదేశం ప్రోత్సహిస్తున్నదని, బుద్ధి చెప్పాలని భారత ప్రభుత్వం ఆ దేశంలోని 'టెర్రరిస్టుల స్థావరాలు' అని అనుమానం ఉన్నచోట్ల దాడి చేసింది. పాకిస్తాన్ ప్రభుత్వం డ్రోన్లతో ఎదురుదాడులు చేసింది. స్వయంగా భారత ప్రభుత్వ అధికారులే అది యుద్ధం కాదని ఎన్నోసార్లు అన్నారు. కాని లేని పులికి తోకలు వెతికి, తాము చూశామని ప్రచారం చేసి అమాయకులను నమ్మించేందుకు అనేకమంది వీరంగం వేశారు. అందులో బాధ్యతాయుతంగా ఉండవలసిన నాలుగో స్తంభమూ ఉంది. వ్యక్తులుగానూ, బృందాలుగానూ... భావజాల ప్రోత్సాహపు ఐటీ సెల్స్ ఉన్నాయి.**

సున్నిత సందర్భంలో టీవీ ఛానళ్లూ, యూట్యూబ్, వాట్సప్, ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలూ గత వారంలో కోట్లాది అబద్ధాలను వండి వార్చాయి. టీవీ ఛానళ్లు వార్తా, విశ్లేషణా ప్రసార వేదికలు గనుక అక్కడ చెప్పే చిన్నపాటి అబద్ధమైనా, అర్ధసత్యమైనా బహుగుణీకృతమై ప్రచారంలోకి వస్తుంది. దాని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఆ అవకాశాన్ని తప్పని సరిగా బాధ్యతాయుతంగా వాడాలి. కాని భారత ప్రధాన స్రవంతి ఛానళ్లన్నీ బాధ్యతా రాహిత్యంలో అవధులు దాటాయి. 'ఆజ్ తక్' లాహోర్‌ను స్వాధీనం చేసుకుంది, 'జీన్యూస్' కరాచీని పట్టుకుంది. రిపబ్లిక్ టీవీ న్యూయార్క్‌ను స్వాధీనం చేసుకుంది. ఉదయానికల్లా వాళ్లు అన్నీ వెనక్కి ఇచ్చేశారు, మళ్లీ రాత్రి స్వాధీనం చేసు కోవడానికి!' అని మే 9 రాత్రి సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి మార్కండేయ ఖట్జూ చేసిన వ్యంగ్య ట్వీట్ పరిస్థితి ఎంత చేజారిందో చూపుతుంది. ఆ ట్వీట్‌లో ఆయన మూడు ఛానళ్ల పేర్లే ప్రస్తావించారు గాని, ఎటువంటి మినహాయింపు లేకుండా దాదాపు అన్ని ఛానళ్ల రిపోర్టర్లూ,యాంకర్లూ పోటీ పడి తామే స్వయంగా యుద్ధ క్షేత్రంలో ఉన్నట్టు, తమ ముందరే బాంబు దాడులు, వైమానిక దాడులు, డ్రోన్ దాడులు జరుగుతున్నట్టు అభినయించారు. తమ పని నిష్పక్షపాతంగా, వస్తుగతంగా, తటస్థంగా ప్రజలకు వార్తలు చెప్పడం మాత్రమే అనేది మరిచిపోయి, తామే ఒక పక్షం తీసుకుని, వార్తలు వండి వార్చారు. కేకలూ పెడబొబ్బలూ పెట్టారు. ప్రాంతీయ భాషా ఛానళ్లు, పత్రికలు కూడా ఆ టీవీ ఛానళ్లనూ సామాజిక మాధ్య మాలలో ఉద్దేశపూర్వకంగా వెలువడిన అబద్ధాలనూ అనుసరించాయి. మొత్తం మీద సత్యం కనబడకుండా పోయింది.

యుద్ధ మేఘాలు కమ్ముకున్నప్పుడు సత్యం మీద పొగమంచు కమ్మే మాట నిజమే. కాని వార్తామాధ్యమాల పని ఆ పొగమంచును చెదరగొట్టడం! దాన్ని పెంచడం కాదు! కాని సత్యం మీద పొగమంచు కమ్మే పని, నేరుగా అబద్ధాలు ప్రచారం చేసే పని సరిహద్దుకు అవతలా, ఇవతలా... ప్రచార మాధ్యమాలూ, సామాజిక మాధ్య మాలూ శాయశక్తులా చేశాయి. ఆశ్చర్యమేమంటే, ఈ అబద్ధాల కాలపరిమితి కొన్ని గంటలు మాత్రమే. ఎందుకంటే, ఇక్కడ ఎన్ని అబద్ధాలు చెప్పినా కొన్ని గంటల్లోనే నిజమేమిటో ప్రభుత్వం అధికా రికంగా ప్రకటిస్తుంది. ఒకవేళ ప్రభుత్వం చెప్పేది కూడా పూర్తి నిజం కాదనుకుంటే అంతర్జాతీయ ప్రచార మాధ్య మాలు చూసే సాంకేతికత అందుబాటులో ఉంది. ఇవాళ్టి సమాచార విస్ఫోటనంలో దేశదేశాల రక్షణ వ్యవహారాల నిపుణులు ఆ యా ఘటనల మీద నిమిషాల్లోనే తమ విశ్లేషణ వినిపిస్తున్నారు. అంటే జర్నలిస్టులమని చెప్పుకునే ఆర్ణబ్ గోస్వామి వంటివారు ఎన్ని అరుపులు అరిచినా కొన్ని గంటల్లో అబద్ధాలని రుజువైపోయే అవకా శాలున్నాయి. నిజాలు చెప్పే, అంతర్జాతీయ తటస్థ వార్తలు పునర్ము ద్రించే వెబ్‌సైట్ల మీద ఆంక్షలు విధించిన ప్రభుత్వం, ఈ అబద్ధాల దుమారాన్ని మాత్రం యథావిధిగా సాగనిచ్చింది. ఈ అబద్ధాలు, అర్ధసత్యాలు ఒక ఎత్తయితే... కనీస మర్యాద, సభ్యత లేకుండా సంబంధం లేని వారిని లాగడం, తిట్లూ, దుర్భాషలూ కురిపించడం విపరీతంగా జరిగాయి. యుద్ధం వద్దన్నవారి మీద, శాంతి వాక్యాలు చెప్పినవారి మీద ద్వేషం వెదజల్లడం జరిగింది.

ఈ పరిణామం ఎంత దూరం పోయిందంటే... రిపబ్లిక్ ఛానల్‌కు సలహాదారుగా ఉన్న మేజర్ (రిటైర్డ్) గౌరవ్ ఆర్య... తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో చేసిన వ్యాఖ్యలతో భారత ప్రభుత్వం దౌత్యస్థాయిలో క్షమాప ణలు చెప్పుకోవలసిన పరిస్థితి వచ్చింది. ఆయన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిని సువ్వర్ (పంది) అనీ, సువ్వర్ కె ఔలాద్ (పంది సంతానం) అనీ అసభ్య కరమైన మాటలెన్నో అన్నాడు. అక్కడ ఆయన చూపిన కారణం ఇరాన్ మంత్రి భారత పర్యటనకు ముందు పాకిస్తాన్ పర్యటన చేశారని! ఆ వీడియో ఇరాన్‌లో కూడా వైరల్ అయి, న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యా లయం 'అతిథులను గౌరవించడం ఇరానియన్ సంస్కృతిలో చిరకాల సంప్రదాయం. ఇరానియన్లం అతిథులను దైవానికి ప్రియమైనవారిగా భావిస్తాం. మరి మీరో?' అని ట్వీట్ చేయగా, భారత ప్రభుత్వం అది 'ఒక ప్రైవేటు భారత పౌరుడి' అభిప్రాయం అనీ, తమకు దానితోసంబంధం లేదనీ వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది. మర్నాడే ఆ ఇరాన్ మంత్రి భారత్‌కు కూడా వచ్చి ఎన్నో ద్వైపాక్షిక, వాణిజ్య ఒప్పందాల మీద సంతకాలు చేశారు!

అలాగే, ఇరుదేశాల సైనికాధిపతులు కాల్పుల విరమ ణకు అంగీకరించారనే వార్త ప్రకటించినందుకు భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీద, ఆయన కుటుంబ సభ్యుల మీద బూతులు కురిపించారు. అటువంటి దాడులకు గురైనవారు మరెందరో ఉన్నారు. యుద్ధంలో మొట్టమొదట మరణించేది సత్యం అంటారు. ప్రస్తుత సత్యానంతర యుగంలో మరణించడాని కైనా, సజీవంగా ఉండడానికైనా సత్యానికి స్థానమే లేదు. భావోద్వేగాలదీ, మనోభావాలదీ మాత్రమే రాజ్యం! ఎంత రెచ్చగొడితే అంత వ్యాపారం, అంత జనాకర్షణ!!

## క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యసాధనే

### మా విజన్..

సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా... నిరుద్యోగ యువత ఆశయాలకు ఆజ్యం పోస్తుంది, రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు– ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నపుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం.

**ఎపి క్లీన్ ఎనర్జీ పాలసీ హరితవిప్లవానికి బ్లూ ప్రింట్**

ఇక్కడ ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుంది. భారతదేశంలో గ్రీన్ పవర్ హౌస్ గా మారుతున్న ఆంధ్రప్రదేశ్ పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన రెన్యూ చైర్మన్, సిఇఓ సుమంత్ సిన్హా, సంస్థ బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. రెన్యూ పవర్ ఇక్కడ ఏర్పాటు చేసే భారీ ప్రాజెక్టు మా పాలనా సామర్థ్యాన్ని ప్రతిబింబించడమేగాక భవిష్యత్ పై నమ్మకానికి వెలుగురేఖగా నిలుస్తుంది. ఆరేళ్ల తర్వాత రెన్యూ గతంకంటే మెరుగ్గా ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చింది. ఈ విప్లవాత్మక మార్పు వెనుక ఒక దార్శనికుడు ఉన్నాడు. ఆయన రేపటి గురించే కాకుండా రాబోయే దశాబ్దాల గురించి కూడా ముందుగా ఆలోచిస్తాడు. విజనరీ లీడర్ చంద్రబాబు గారు కేవలం రోడ్లు, మౌలిక సదుపాయాలను మాత్రమే నిర్మించడం లేదు, రేపటితరం భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నారు. ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. ఆ దార్శనికుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ట్రెండ్ ను ఫాలో కావడం లేదు, ట్రెండ్ సెట్ చేస్తోంది. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో అక్టోబర్, 2024లో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది.

**రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో దూసుకు పోతున్నాం**

చంద్రబాబునాయుడు గారి దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అయిదేళ్ల విరామం తర్వాత సమర్థవంతమైన పనితీరుకు ప్రతీకగా రూపాంతరం చెందుతోంది. భారతదేశ పునరుత్పాదక పటంలో తిరిగి చేరడం కాదు, రెన్యూవబుల్ ఎనర్జీలో సరికొత్త మ్యాప్ లను రూపొందిస్తున్నాం. పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు సంబంధించి 2024లో మేం ఒక ప్రతిష్టాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలన్న మా సాహసోపేతమైన లక్ష్యం అత్యవసరమైంది. మేం కలలు కనడమేగాక వాటిని సాకారం చేస్తున్నాం. కేవలం 8నెలల వ్యవధిలో క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగాం. టాటా పవర్: 7,000 %వీఔ ఎ ?%49,000 కోట్లు, %చీూజ% గ్రీన్ హైడ్రోజన్: ?1.86 లక్షల కోట్లు, వేదాంత సెరెంటికా 10,000 %వీఔ ఎ ?%50,000 కోట్లు, %ూూజుూ% ఇండస్ట్రీస్: 1,200 %వీఔ ఎ ?%6,000 కోట్లు, బ్రూక్‌ఫీల్డ్: 8,000 %వీఔ ఎ ?%50,000 కోట్లు...ఇవి కేవలం పెట్టుబడులు మాత్రమే కాదు, అవి సంస్థల ఆమోద ముద్రలు. ఆంధ్రప్రదేశ్ పై ఆయా కంపెనీల నమ్మకంతోపాటు గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల సాధనకు ఎపి సిద్ధంగా ఉందనడానికి ఇది నిదర్శనం. అనంతపురం రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ రెండు దశల్లో నిర్మితమవుతుంది. తొలిదశలో రెన్యూ సంస్థ 587మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యంగల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సముదాయం పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది.

**5ఏళ్ల తర్వాత ఎపిలో గ్రీన్ ఎనర్జీ పునరుజ్జీవనం**

ఐదేళ్ల విరామం తర్వాత ఆంధ్రప్రదేశ్ లో గ్రీన్ ఎనర్జీ పునరుజ్జీవనానికి రెన్యూ ప్రత్యక్షసాక్షిగా నిలుస్తోంది. రెన్యూ వంటి ప్రధాన పునరుత్పాదక ఇంధన సంస్థల తిరిగి రాక ప్రపంచానికి బలమైన సందేశాన్ని పంపుతోంది. ఇది ఆంధ్రప్రదేశ్ దశాబ్దం, ఇది క్లీన్ ఎనర్జీ అరుణోదయ రాష్ట్రం. 2019కి ముందు రెన్యూపవర్ ఎపిలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల్లో ఒకటి అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు. ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ వారు తిరిగి రావడానికి కారణం మనపై నమ్మకం. పాలసీలు బలంగా ఉంటే విశ్వాసం తిరిగి వస్తుంది. దార్శనిక నాయకత్వం ఉంటే అనివార్య వృద్ధి సాధ్యమవుతుంది. రెన్యూ పవర్ చైర్మన్ శ్రీ సుమంత్ సిన్హా మన రాష్ట్రంపైన, భవిష్యత్తుపైన ఉంచిన నమ్మకం స్ఫూర్తిదాయకం. మీ రాక కేవలం భాగస్వామ్యం మాత్రమే కాదు, ఇది దార్శనికత, విలువల కలయిక. ఈరోజు కార్యక్రమానికి కార్యరూపమిచ్చిన ప్రభుత్వ అధికారులు, భాగస్వాములందరికీ ధన్యవాదాలు. మేము కాంక్రీటు వేయడం మాత్రమే కాదు, ఒక విజన్ ను రూపొందిస్తున్నాం. క్లీనర్, గ్రీనర్, గ్రేటర్ ఆంధ్రప్రదేశ్ మా విజన్. నా క్యాబినెట్ సహచరులు, సంబంధిత ఎమ్మెల్యేలు, %వీూా, చీ=జుణజూూ%, సంబంధిత జిల్లా అధికారులందరూ ఈ ప్రాజెక్టులు సకాలంలో ప్రారంభించేలా అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్ సమయంలో పెట్టుబడిదారులకు మద్దతు ఇవ్వడానికి ఈరోజు మనం వేసే ప్రతి అడుగు మనల్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామి రాష్ట్రంగా, క్లీన్ ఎనర్జీకి హబ్‌గా నిలబెట్టడానికి దోహదపడుతుంది. కలసికట్టుగా ఎదుగుతూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిద్దాం. కాలుష్య వారసత్వాన్ని వదిలేసి భవిష్యత్ తరాలకు క్లీన్ ఎనర్జీని అందిద్దాం.

**త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచి తెస్తాం**

త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకువస్తాం, బెంచి ప్రారంభానికి ప్రధాని మోడీజీని రాయలసీమకు తెస్తాం. ఎంతో పనివత్తిడిలో ఉన్నప్పటికీ ఇటీవల అమరావతి పనుల పునఃప్రారంభానికి రాష్ట్రానికి వచ్చారు. ఎపి ప్రజల అన్ని కోర్కెలను మోడీజీ తీరుస్తున్నారు. దేశంలో రాబోయే అయిదేళ్లలో 500 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ సాధించాలన్న లక్ష్యంతో ప్రధాని మోడీజీ పనిచేస్తున్నారు. 2014 రాష్ట్రవిభజన తర్వాత మనల్ని కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి గెంటేశారు, అప్పుడు చంద్రబాబుగారు రాష్ట్రప్రజలందరినీ ఒప్పించి అభివృద్ధి వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. ఆనాడే అనంతపురానికి కియా, జాకీ వంటి పరిశ్రమలను తెచ్చారు, కర్నూలుకు పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు తెచ్చాం. ఒక్క అవకాశం మాయలోపడి జగన్ కు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రం దారితప్పింది. ముఖ్యంగా గత అయిదేళ్లలో ఎపి యువత తీవ్రంగా నష్టపోయారు. అయిదేళ్లలో కనీసం రాష్ట్రంలో గుంతలు కూడా పూడ్చలేదు. తాము దావోస్ వెళ్లినపుడు రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటుచేసేందుకు సుమంత్ సిన్హా హామీ ఇచ్చారు. టిసిఎస్, టాటా ఎనర్జీ సంస్థలను నెలకొల్పేందుకు టాటా చైర్మన్ చంద్రశేఖరన్ అంగీకరించారు.

**బడా పరిశ్రమల రాకకు చంద్రబాబు బ్రాండే కారణం**

నేను డిల్లీ వెళితే అక్కడ మీడియా ప్రతినిధులు మీ పొరుగు రాష్ట్రాలకు హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు ఉన్నాయి, మీకు ఏమి ఉందని నన్ను అడిగారు. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెప్పాను. ఆ బ్రాండ్ వల్లే నేడు రెన్యూ సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హా ఇంతదూరం వచ్చారు. టిసిఎస్ వంటి ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రానికి రావడానికి ఆ బ్రాండే కారణం. రాష్ట్రంలో యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే ఈనాడు రెన్యూ ప్రాజెక్టును తెచ్చాం. దీనిద్వారా 10వేలమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మెగా డిఎస్సీ ద్వారా వచ్చే నెలలోనే 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీచేస్తాం. రెన్యూ వంటి పెద్ద పరిశ్రమలను స్థానిక ప్రజలు ఆహ్వానించాలి. ఇటువంటి సంస్థల వల్ల మన బిడ్డలకు ఉద్యోగాలు లభిస్తాయి. రాబోయే అయిదేళ్లలో 78 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ సాధించాలన్నది చంద్రబాబుగారి లక్ష్యం. ఇందులో భాగంగా పరిశ్రమలు ఏర్పాటుచేసే సంస్థలతో ఇక్కడే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను నెలకొల్పి స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటాం. గత అయిదేళ్లలో ఒక్క మెగావాట్ అదనపు విద్యుత్ కూడా రాష్ట్రంలో తయారుకాలేదు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతో రెన్యూ వంటి సంస్థలను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. ఇక్కడ తయారయ్యే విద్యుత్ కేవలం మన రాష్ట్రానికేగాక యావత్ దేశానికి అందుతుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**పారిపోయిన పరిశ్రమలన్నీ తిరిగి వస్తున్నాయ్**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ దావోస్ లో రెన్యూ చైర్మన్ తో చర్చలు జరిపి ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ ఇక్కడకు వచ్చేలాచేశారు. దీనిద్వారా స్థానిక యువత, రైతులకు మేలు జరుగుతుంది. జగన్ పాలనలో ఒక్క మెగావాట్ అదనపు విద్యుత్ రాష్ట్రంలో ఉత్పత్తి కాలేదు. ఇందుకు ఆయన సిగ్గుపడాలి. చంద్రబాబుగారి నేతృత్వంలో పునరుత్పాదక ఇంధన రంగానికి మళ్లీ గత వైభవం వచ్చింది. దేశంలో 500 గిగావాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ సాధించాలన్నది మోడీజీ లక్ష్యమైతే, అందులో 100 గిగావాట్లు ఎపిలోనే సాధించాలన్నది చంద్రబాబు గారి సంకల్పం. టాటా పవర్ సంస్థ త్వరలో 7వేల మెగావాట్ల సామర్థ్యంతో 50వేలకోట్ల విలువైన రెన్యువబుల్ ఎనర్జీ యూనిట్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతోంది. గత ప్రభుత్వంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగివస్తున్నాయి. 11నెలల కూటమి పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు ఇస్తున్నాం. యువగళంలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల సాధనకు ఆయన చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ప్రకాశం జిల్లాలో ఇటీవల రిలయన్స్ సంస్థ 65వేల కోట్ల విలువైన సిబిజి ప్లాంట్లకు శ్రీకారం చుట్టింది. ఇక్కడ రెన్యూ సంస్థ ఏర్పాటుచేసే ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ వల్ల రైతులు, యువతకు మేలు జరుగుతుంది. సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తిచేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలని మంత్రి రవికుమార్ రెన్యూ సంస్థకు విజ్ఞప్తిచేశారు.ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమానంగా చేపడుతుందన్నారు. గత పాలనలో రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, తమ ప్రభుత్వం వచ్చాక 800 కోట్ల రూపాయలతో రోడ్ల మరమ్మతులకు ఖర్చు చేసిందన్నారు. రాబోయే రోజుల్లో తల్లికి వందనంఅమలు, ఇచ్చిన మాటప్రకారం రైతులకు పెట్టుబడి సహాయం చేయడం జరుగుతుందన్నారు.

**మోడీజీ, చంద్రబాబు గారి ఆశయ సాధనలో భాగస్వాములం అవుతాం**

లిరెన్యూ సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ... రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఈరోజు కొత్త శకానికి నాంది పలికాం. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సారథ్యంలో పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, ప్రగతిశీల పాలన, ధృడమైన సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళ్తోంది. ఎపి అద్భుతమైన ట్రాన్స్ మిషన్ కనెక్టివిటీ, సౌర, పవన వనరులను సమృద్ధిగా కలిగి ఉంది. మోడీజీ వికసిత్ భారత్ లక్ష్యానికి చంద్రబాబుగారి విజన్ తోడైంది. మౌలిక సదుపాయాల కల్పన, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రాధాన్యతనిస్తున్నారు. 2030 నాటికి 500 %+ఔ% నాన్–ఫాసిల్ ఇంధన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే గౌరవ ప్రధాని మోడీజీ, సీఎం చంద్రబాబు ఆశయ సాధనలో భాగస్వాములు కావడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అందులో భాగంగానే రాష్ట్రంలో పెద్ద ఎత్తున పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ముందుకు వచ్చాం. ఎపిలో సింగిల్ విండో అనుమతులు, ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపుతున్నాయి. ఇక్కడ రూ.22వేల కోట్లతో ఏర్పాటుచేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ భారతదేశంలోనే అతిపెద్దది. ఈ ప్రాజెక్టు ద్వారా 10వేలమందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఎపిలోని 10 సైట్‌లలో రెన్యూ సంస్థ 717 %వీఔ% ఆపరేషనల్ విండ్ కెపాసిటీ, 60 %వీఔ% సోలార్ కెపాసిటీ పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ ఆధారిత ఇంధనాన్ని అభివృద్ధి చేయడానికి మా కంపెనీ సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 78.5 %+ఔ% సౌర, 35 %+ఔ% పవన విద్యుత్, 25 %+ఔష్ట% బ్యాటరీ శక్తి నిల్వ సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తాం. మేం ఏర్పాటుచేసే ప్రాజెక్టు ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాజెక్టు తమదిగా భావించి స్థానిక రైతాంగం సహకరించాలి. మేం స్థాపించే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ వల్ల యావత్ ప్రపంచం ఎపి వైపు చూస్తోందని సుమంత్ సిన్హా అన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... రెన్యూ సంస్థ బేతపల్లికి రావడం ఈ ప్రాంత రైతుల అదృష్టం. ఎకరాకు 35వేల వరకు కౌలు రూపంలో రైతులకు రావడమేగాక వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని చంద్రబాబు, లోకేష్ రెన్యూ సంస్థను ఇక్కడకు రప్పించారు. ప్రస్తుతం 2వేల ఎకరాల్లో కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నారు, దీనిని 5వేల ఎకరాల వరకు విస్తరించే అవకాశం ఉంది. రైతులు, స్థానిక యువత ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరారు. అనంతరం గుత్తి మండలం, బేతపల్లి వద్ద 22 వేల కోట్ల పెట్టుబడులతో రెన్యూ సంస్థ చేపట్టిన సోలార్ ప్రాజెక్టు పనులకు ఇంధన శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, రెన్యూ సంస్థ చైర్మన్ మరియు సీఈఓ సుమంత్ సిన్హా,జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఐఏఎస్, లతో కలిసి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని అక్కడే జెసిబి తో మట్టి తీసి లాంచనంగా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెన్యూ సోలార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యం.శివప్రసాద్, రెన్యూ సర్వీసెస్ బిజినెస్ అండ్ విండ్ ప్రాజెక్ట్స్ %జఉఉ% మరియు గ్రూప్ ప్రెసిడెంట్ బలరామ్ మెహతా,కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు,గుత్తి తాసిల్దార్ ఓబులేసు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత కోసం జనసేన సర్వమత ప్రార్థనలు

ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్య నారాయణ ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేసిన నాయకులకు, జనసైనికులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జనసేన పార్టీ పిఎసి చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, పత్సమట్ల ధర్మరాజు, పంతం నానాజీ, సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్, అరవ శ్రీధర్, బత్తుల బలరామకృష్ణ, మండలి బుద్ధప్రసాద్, నిమ్మక జయకృష్ణ గార్లకు, ఏహెచ్ యు డిఎ చైర్మన్ టి.సి వరుణ్, కెయుడిఎ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ లకు, అలాగే మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న ప్రతీ ఒక్క నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ఒక్కరూ సమిష్టిగా, బలంగా నిలబడదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెపుదాం అని పవన్ కళ్యాణ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## మళ్లీ పంజా విసురుతున్న కరోనా..

శ్వాసకోశ నమూనాల్లో కోవిడ్ పాజిటివ్‌గా తేలుతున్న వారి శాతం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే అత్యధిక స్థాయికి చేరింది. మే 3తో ముగిసిన వారంలో తీవ్రమైన కేసులు, మరణాలు కూడా దాదాపు ఏడాది గరిష్ఠ స్థాయికి చేరి 31గా నమోదయ్యాయని సెంటర్ ఫర్ హెల్త్ ప్రొటెక్షన్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత రెండేళ్లలో చూసినంత తీవ్రస్థాయిలో ప్రస్తుత వ్యాప్తి లేనప్పటికీ, మురుగునీటిలో పెరుగుతున్న వైరల్ లోడ్, కోవిడ్ సంబంధిత వైద్య సంప్రదింపులు, ఆసుపత్రులలో చేరికలు వంటివి 70 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరంలో వైరస్ చురుకుగా వ్యాపిస్తోందని సూచిస్తున్నాయి.

**సింగపూర్‌లో 14వేలకు పైగా కేసులు**

ఆసియా ఆర్థిక కేంద్రంగా పేరొందిన సింగపూర్ కూడా కోవిడ్ విషయంలో అప్రమత్తమైంది. నగర ఆరోగ్య మంత్రిత్వ శాఖ దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో తొలిసారిగా ఇన్ఫెక్షన్ల సంఖ్యపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. మే 3తో ముగిసిన వారంలో అంతకుముందు ఏడు రోజులతో పోలిస్తే కేసుల సంఖ్య 28 శాతం పెరిగి 14,200కు చేరింది. రోజువారీ ఆసుపత్రి చేరికలు కూడా సుమారు 30 శాతం పెరిగాయి. సాధారణంగా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పుడు మాత్రమే సింగపూర్ ఆరోగ్య శాఖ వివరాలను వెల్లడిస్తుంది. ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వంటి కారణాల వల్ల కేసులు పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న వేరియంట్లు మహమ్మారి సమయంలో ఉన్నంత వేగంగా వ్యాపించేవి లేదా మరింత తీవ్రమైనవి అనడానికి ఆధారాలు లేవని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

గత కొన్ని నెలలుగా ఆసియా వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతుండటంతో ఈ రెండు ప్రధాన నగరాల్లో తాజా ఉద్ధృతి ఆందోళన కలిగిస్తోంది. టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారు బూస్టర్ డోసులు వేసుకోవాలని ఆరోగ్య అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా క్రియాశీలంగా ఉండే ఇతర శ్వాసకోశ వ్యాధుల మాదిరిగా కాకుండా, ఉత్తరార్ధగోళంలో వేసవి కాలం ప్రవేశిస్తున్న తరుణంలో కోవిడ్ మళ్లీ విజృంభించడం, అధిక ఉష్ణోగ్రతలలో కూడా వైరస్ పెద్ద సంఖ్యలో ప్రజలను అనారోగ్యానికి గురిచేయగలదని స్పష్టం చేస్తోంది.

**కరోనా బారిన గాయకుడు**

ఇదిలా ఉండగా, హాంగ్‌కాంగ్ గాయకుడు ఈసన్ చాన్ కూడా కోవిడ్ బారిన పడ్డారు. దీంతో ఈ వారం చివర్లో తైవాన్‌లోని కాయోషియంగ్‌లో జరగాల్సిన తన కచేరీలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని కచేరీ నిర్వాహకులు చైనా సోషల్ మీడియా వేదిక వీబోలో గురువారం తెలిపారు. చైనాలో కూడా గత ఏడాది వేసవిలో నమోదైన గరిష్ఠ స్థాయికి కోవిడ్ కేసులు చేరే అవకాశం ఉందని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ గణాంకాలు సూచిస్తున్నాయి. మే 4తో ముగిసిన ఐదు వారాల్లో దేశవ్యాప్తంగా ఆసుపత్రులలో రోగ నిర్ధారణ కోసం వచ్చిన రోగులలో కోవిడ్ టెస్ట్ పాజిటివిటీ రేటు రెట్టింపు కంటే ఎక్కువైంది. థాయ్‌లాండ్‌లో ఈ ఏడాది రెండు క్లస్టర్ వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయని, ఏప్రిల్‌లో జరిగిన వార్షిక సాంగ్‌క్రాన్ పండుగ తర్వాత కేసులు పెరిగాయని ఆ దేశ వ్యాధి నియంత్రణ విభాగం నివేదించింది.

# ఒమర్ VS మెహబూబా..

## 'తుల్‌బుల్'పై మాటల యుద్ధం



**సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశంపై జమ్మూకశ్మీర్ రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. తాజాగా దీనికి సంబంధించి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ ఒప్పందంపై ముఖ్యమంత్రి వైఖరిని ప్రశ్నిస్తూ ముఫ్తీ విమర్శలు గుప్పించారు. ఇందుకు దీటుగా బదులిచ్చిన సీఎం.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సరిహద్దు అవతల ఉన్నవారి కోసం ఆమె ఆలోచిస్తున్నారు తప్ప, ఇక్కడి ప్రజల సంక్షేమం పట్టడం లేదంటూ మండిపడ్డారు.**

### ఈ ప్రాజెక్టు పునరుద్ధరిస్తే..

సింధూ ఒప్పందం అమలు నిలిపివేత దృష్ట్యా.. వులర్ సరస్సుపై గతంలో తలపెట్టిన 'తుల్‌బుల్' బ్యారేజీ ప్రాజెక్టు పునరుద్ధరణపై ఒమర్ మాట్లాడారు. "1980ల్లో ఇది ప్రారంభమైంది. ఒప్పందం పేరు చెప్పి పాకిస్థాన్ ఒత్తిడి తేవడం వల్ల ఇన్నేళ్లుగా దీన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది. ఒకవేళ ఈ ప్రాజెక్టు పూర్తయితే నావిగేషన్ కోసం జీలంను ఉపయోగించుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంతేకాకుండా దిగువన ఉన్న ప్రాజెక్టులతో విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది" అని సీఎం ఒమర్ పేర్కొన్నారు.

భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక.. పాక్‌కు సాయం చేసేందుకేనా?

సీఎం ఒమర్ అబ్దుల్లా అభిప్రాయంపై పీడీపీ అధినేత మెహబూబా స్పందిస్తూ.. "ఆయన వ్యాఖ్యలు చాలా దురదృష్టకరం. అవి బాధ్యతారహిత వ్యాఖ్యలే కాకుండా ప్రమాదకరంగా, ప్రేరేపించేలా ఉన్నాయి. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులను మరింత రెచ్చగొట్టేందుకు ఒమర్ ప్రయత్నిస్తున్నారు. అత్యంత అవసరమైన, జీవనాధారమైన నీటిని ఆయుధంగా మార్చడం అమానవీయం. అంతేకాకుండా ద్వైపాక్షిక అంశాలను అంతర్జాతీయంగా మార్చే ప్రమాదం ఉంది" అని ముఫ్తీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఫ్తీ వ్యాఖ్యలను సీఎం ఒమర్ అబ్దుల్లా తిప్పికొట్టారు. ఈ ఒప్పందం జమ్మూకశ్మీర్‌కు చారిత్రక ద్రోహమని అంగీకరించేందుకు ముఫ్తీ నిరాకరించడం.. చౌకబారు పబ్లిసిటీ చేసుకొనే ప్రయత్నంలో భాగమన్నారు. సరిహద్దు అవతల ఉన్న కొంతమంది ప్రయోజనం కోసం ఇలా చేయడం దురదృష్టకరమన్నారు. సింధూ జలాల ఒప్పందను తాను మొదటినుంచీ వ్యతిరేకిస్తున్నానని, భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని చెప్పారు.

# భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక..

## పాక్‌కు సాయం చేసేందుకేనా?

**పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక** Da Yang Yi Hao **కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్-చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది.**




'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది. ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికలను పసిగట్టేందుకు వీలుంది.

పాక్‌కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు.

చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కింద చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సీపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదట్నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం డ్రాగన్‌కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు. ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్‌ను అడ్డంకులు సృష్టించగలదు. యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్‌లో కీలకమైన జలాంతర్గాముల రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్‌లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగించుకోవచ్చు. హిందూ మహాసముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్-6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# రెండు ఆపరేషన్లలో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారిలా..!



**48 గంటల వ్యవధిలో భారత సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులతో కలిసి ఆరుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మార్చిలో అమాయకుల ప్రాణాలు తీసిన ఓ టెర్రరిస్టు కూడా వీరిలో ఉన్నట్లు మీడియా సమావేశంలో జీవోసీ వి-ఫోర్స్ మేజర్ జనరల్ ధనుంజయ జోషీ, ఐజీపీ కశ్మీర్ వీకే బిర్ది పాల్గొని వివరాలు వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కొన్నా ఏరి వేస్తామని చెప్పారు. "మే 12వ తేదీన కెలర్ పర్వత శిఖరాల వద్ద ఉగ్ర బృందాలు దాక్కొని ఉన్నట్లు మాకు విశ్వసనీయ సమాచారం వచ్చింది. మర్నాడు ఉదయమే అక్కడ అనుమానాస్పద కదలికలను గుర్తించాము. దీంతో భద్రతా దళాలు వారిని చుట్టుముట్టాయి. వారు కాల్పులు జరపడంతో ఎన్‌కౌంటర్‌లో వారిని మట్టుబెట్టాయి"**

**"ఇక ట్రాల్ పరిసరాల్లోని సరిహద్దు గ్రామంలో రెండో ఎన్‌కౌంటర్ జరిగింది. అక్కడ మేము నిర్బంధ తనిఖీలు చేపట్టాం. ఉగ్రవాదులు వేర్వేరు ఇళ్లలో దాక్కొని కాల్పులు మొదలు పెట్టారు. ప్రజల ప్రాణాలను రక్షించడం ఇక్కడ మాకు సవాలుగా మారింది. కానీ, ఎట్టకేలకు ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాం. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మృతి చెందిన ఆరుగురిలో ఒకడైన షహిద్ కుట్టె రెండు పెద్ద దాడుల్లో నిందితుడు. జర్మనీ పర్యాటకులపై కూడా ఇతడు దాడి చేశాడు. ట్రాల్ ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులు కూడా చాలా కఠినంగా ఉన్నాయి" అని మేజర్ జనరల్ ధనుంజయ జోషీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్లలో జమ్మూకశ్మీర్ పోలీస్, సైన్యంతోపాటు సీఆర్‌పీఎఫ్ దళాలు కూడా పాల్గొన్నాయి.**

# అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్

**ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాదిపై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూఢిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.**

అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిధి బృందంలో 5-6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ బృందాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వం వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..!



1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నోఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం

ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఎన్‌హెచ్‌ఆర్‌సీకికి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

### నాడు వాజ్‌పేయిని ఐరాసకు పంపిన పీవీ..

1994లో భారత్- పాకిస్థాన్ తీవ్ర ఉద్రిక్తతలను ఎదుర్కొన్న సమయంలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఇస్లామాబాద్.. యూఎన్ మానవ హక్కుల కమిషన్ (%ఖచీఎ=జ%)లో ఒక తీర్మానాన్ని సమర్పించడానికి సిద్ధమయ్యింది. దీంతో అప్పటి భారత ప్రధాని పీవీ నరసింహారావు పాక్‌పై దౌత్య వ్యూహాన్ని అమలుచేశారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను అక్కడి అధికారులకు వివరించడానికి ఐరాస వద్దకు భారత్ నుంచి బహుళ పార్టీల ప్రతినిధుల బృందాన్ని పంపారు. దీనికి దివంగత భాజపా నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ నాయకత్వం వహించారు. అప్పటి విదేశాంగ సహాయ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఫరూక్ అబ్దుల్లా ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఆ సమయంలో యూఎన్‌లో భారత రాయబారిగా ఉన్న హమీద్ అన్సారీ కూడా కీలక పాత్ర పోషించారు. వీరంతా కలిసి యూఎన్‌లో పాకిస్థాన్ ఆరోపణలను సమర్థవంతంగా ఎందుర్కొంటూ.. ఆ దేశం చేసిన తీర్మానాన్ని సమర్థవంతంగా పరిష్కరించారు. దీంతో ఇస్లామాబాద్ తన తీర్మానాన్ని ఉపసంహరించుకుంది.

# ఆపరేషన్ సిందూర్.. పార్లమెంటు ప్రత్యేక సమావేశానికి కేంద్రం నో..!

పహల్గాం దాడి అనంతరం నెలకొన్న భారత్-పాక్ ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఇందుకు కేంద్రం నిరాసక్తత కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్రం సముఖంగా లేదని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది జులైలో జరిగే వర్షాకాల సమావేశాల్లోనే ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పనుంది. పహల్గాం దాడి అనంతరం జరిగిన పరిణామాలు, కలసికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు



పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఇటీవల ప్రధాని మోదీకి లేఖ రాశారు. "ఐక్యత, సంఘీభావం అవసరమైన ఈ తరుణంలో, వీలైనంత త్వరగా ఉభయ సభల్లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేయడం ముఖ్యమని విపక్షం భావిస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. వీరితో పాటు మరికొందరు విపక్ష ఎంపీలు సైతం ఇదే డిమాండ్ వినిపించారు. అయితే, విపక్షాల డిమాండ్‌ను భాజపా నేతలు తోసిపుచ్చారు. ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ తాత్కాలికంగానే నిలిచిందని, ఈ సమయంలో అనవసర చర్చలకు తావివ్వొద్దని ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. ఆపరేషన్ సిందూర్ ముగిసిన తర్వాత ప్రత్యేక సమావేశం డిమాండ్‌ను లేవనెత్తాలని సూచించారు. ఈ క్రమంలోనే కేంద్రం కూడా దీనిపై సుముఖంగా లేనట్లు తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. జులైలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 17 మే 2025

## ఐ పోలవరం మండలం కేశనకుర్రు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ డెంగీ దినోత్సవం



**ఐ.పోలవరం మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఐ పోలవరం మండలం కేశనకుర్రు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ డెంగీ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశనకూరు పురవీధుల్లో డెంగీ ని ఓడించండి,పరిశీలించండి,శుభ్రం చేయండి అనే స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ప్రాధమిక ఆరోగ్యకేంద్ర అధికారి డాక్టర్ M.S. రాజేష్ బాబు , Dr.M. అనూష ఆధ్వర్యంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి P.S.V. రాజ్ కుమార్ MPHEO M. వెంకటేశ్వర్లు supervisors .రమేష్ M. సూర్యకుమారి మరియు ఆసుపత్రి సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో ఐదుగురికి గాయాలు



**పోలవరం, మే 16(తెలుగు రాష్ట్రం విలేకరి):**

అడవి తేనెటీగల దాడిలో ఐదుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన పోలవరం మండలంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన బొట్టు మహేష్, బొట్టు సతీష్ బొట్టు మరియమ్మ, పిల్లి రాజు పోలవరం రిజిస్ట్రార్ కార్యాలయానికి తమ రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వచ్చారు. కార్యాలయం ఎదురుగా ఉన్న వేపచెట్టుకి ఉన్న తేనెపట్టు కదిలి తేనెటీగలు అక్కడే రిజిస్ట్రేషన్ పనిపై వచ్చిన వారిపై దాడి చేశాయి. దీంతో అక్కడి జనం దూరంగా పరుగులు తీసారు. కార్యాలయం సిబ్బంది తలుపులు మూసుకుని తేనెటీగలు కుట్టకుండా జాగ్రత్తపడ్డారు. తేనెటీగల దాడిలో గాయపడ్డ చిట్యాల గ్రామస్థులు ఐదుగురిని పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైధ్యాధికారి కృష్ణంరాజు వారికి వైద్య చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన బొట్టు మహేష్ని ఎక్కువగా కుట్టడంతో అస్వస్థతకు గురి కావడంతో అబ్జర్వేషన్లో ఉంచినట్లు వైధ్యాధికారి తెలిపారు.

## వాడపల్లి వెంకన్న అన్న ప్రసాద భవన నిర్మాణానికి దాతల విరాళాలు

**- రూ.56,100 విరాళం ఇచ్చిన సీనియర్ అసిసెంట్ వర్మ**








**ఆత్రేయపురం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చేపట్టిన వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేసారు. అంబాజీపేటకి చెందిన నిచ్చెనకోళ్ళ మునేశ్వరరావు, వెంకటలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు రూ.1,63,905 విరాళంగా సమర్పించారు. అలాగే అమలాపురంకు చెందిన కంచెర్ల నాగ వీర వెంకట సత్యనారాయణ, సూర్య లక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,28,000 విరాళంగా అందజేసారు.సీనియర్ అసిస్టెంట్ వర్మ రూ.56,100 విరాళం :వాడపల్లి దేవస్థానంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న రావులపాలెం మండలం,ఈతకోటకు చెందిన కె.కె.వి.ఎస్.ఎస్.ఎస్.ఆర్.ఎన్.వి.వర్మ, సుగుణవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు వకుళమాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి రూ.56,100 విరాళంగా సమర్పించి స్వామి వారి పట్ల తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాతలకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సిబ్బంది స్వామి వారి చిత్ర పటాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు







**ఆత్రేయపురం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీ, దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు భద్రతపై దృష్టి కేంద్రీకరించారు. శుక్రవారం వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తుల భద్రత దృష్ట్యా బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఎస్సై రాము పర్యవేక్షణలో బాంబు స్క్వాడ్ బృందం ఆలయంలోని ప్రతి గదిని అధునాతన పరికరాలతో తనిఖీ చేసారు. అలాగే ఆలయ పరిసరాలతో పాటు మాడవీధుల్లో పోలీసు జాగిలంతో నిశితంగా తనిఖీలు చేసారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ దేవాలయాల్లో భద్రతను కట్టుదిట్టం చేసారని, అందులో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించారని డీసీ చక్రధరరావు తెలిపారు.

## రావులపాలెం టూ కాళేశ్వరం

**- సరస్వతి నది పుష్కరాలకు బయలుదేరిన ప్రత్యేక బస్సులు**





**రావులపాలెం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

సరస్వతీ నది పుష్కరాల సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక బస్సులు గురువారం రాత్రి ప్రయాణికులతో బయలుదేరి వెళ్ళాయి. స్థానిక బస్ స్టేషన్ వద్ద డిపో మేనేజర్ జి.జి.వి.రమణ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా డిపిటీఓ రాఘవ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ బస్సులకు జెండా ఊపి ప్రయాణం ప్రారంభించారు. రావులపాలెం నుంచి వరంగల్, వేములవాడ, కొండగట్టు, కాళేశ్వరం, రామప్ప దేవాలయాల దర్శనాలతో పాటు సరస్వతీ నదిలో పుష్కర స్నానం చేసే విధంగా ఈ రెండు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసామని డిఎం రమణ తెలిపారు.పుష్కర యాత్రకు వెళుతున్న ప్రయాణికుందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అచ్యుతాంబ, డిపో సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## డెంగ్యూ పట్ల అవగాహన ర్యాలీ




**చింతలపూడి, ఏప్రిల్ 16 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని, రాఘవాపురం, ఎర్రగుంటపల్లి పిహెచ్ సిల పరిధిలో ఉన్న వైద్యసిబ్బంది చింతలపూడి ఏరియా ఆసుపత్రి నుండి నగర పంచాయతీ ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ సందర్భముగా ఎర్రగుంటపల్లి వైద్యాధికారి డాక్టర్ గీతా మాట్లాడుతూ మురికినీరు నిల్వ లేకుండా ప్రజల ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాడి పడేసిన వస్తువులలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫ్రైడే డ్రై డే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ఆదివాసి కుటుంబాలకు జె.కె.సి.టి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

**-ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్**




**వి.ఆర్.పురం, మే 16(తెలుగు రాష్ట్రం విలేకరి):**

చింతూరు మండలంలోని పేగ పంచాయతీలోని కూర లక్ష్మయ్య, కూర ముదిరాజు అనే రెండు ఆదివాసి గిరిజన కుటుంబాలకు, ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒక్కోఇంటికి పది సిమెంట్ రేకులు, 10 ఇనుప పైపులను శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ అందజేశారు. ఎంతోకాలంగా సరైన ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలోనే ఉంటూ ఎండకు వానకు రెండుకుటుంబాలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, కూలి పనులు, వ్యవసాయపనులు చేసుకుని జీవించే గిరిజనులు ఇంటి నిర్మాణానికి ఆర్థికస్తోమత అడ్డంకిగా మారడంతో జమాల్ ఖాన్, సంప్రదించి తమకు ఇంటినిర్మాణానికి సహాయపడవలసిందిగా కోరడమైనది. దానికి స్పందించిన జమాల్ ఖాన్ రెండు కుటుంబాలకు సిమెంటు రేకులు ఇనుపపైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ రావు, తెలుగు దేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎం.డి. జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, అనిగి చంద్రయ్య, తుర్రం బాబురావు, ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజయ గణపతి స్వామికి బంగారు నామం అందజేత

**భీమవరం మే 16, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



సంకటహరచతుర్ధి సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ గణపతి స్వామివారికి దాతలు బంగారు నామం అందించారు. శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన తోట సురేష్, లీలా మాధవి దంపతులు 5 గ్రాముల బంగారంతో తయారు చేయించిన నామాన్ని అందించారు. ఆలయ అర్చకులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర గరిక పూజ, లక్ష్మి గణపతి హెూమం, పూర్ణాహుతి నీరాజన మంత్ర పుష్పాలతో పూజా చేసి మామిడి పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం స్వామివారికి బంగారు నామాన్ని అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# నాలుగు ఆర్ఓబిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి.

## -ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ .

**ఏలూరు మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నాలుగు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్ఓబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జిల్లా వాసులకు శుభవార్త చెప్పారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ విషయాన్ని వెల్లడించారు. రైల్వే కి సంబంధించిన సమస్యలపై ఢిల్లీలో నిరంతరం తాను పర్యవేక్షిస్తున్నానని, ఫలితంగా మొదటి విడతగా నాలుగు ఆర్ఓబిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల, కొల్లేరు పర్యాటక కేంద్రానికి రాకపోకలు సాగించడానికి వీలుగా, జాతీయ రహదారిపై వాహనాల రద్దీని నియంత్రించడానికి వీలుగా భీమడోలు వద్ద, అప్‌ల్యాండ్ నుండి డెల్టాకు రాకపోకల అవకాశం కల్పించడానికి స్థానిక ప్రజల కోరిక మేరకు కైకరం వద్ద, అప్‌ల్యాండ్ నుండి జి.కొత్తపల్లి మీదుగా నరసాపురం సముద్ర తీరానికి అనుసంధానించే చేబ్రోలు వద్ద, నల్లజెర్ల నుండి జాతీయ రహదారికి లింక్ రోడ్లను కలుపుతూ హార్టికల్చర్ విశ్వవిద్యాలయానికి వెళ్లే మార్గంలో ఉంగుటూరు వద్ద ఒకటి చొప్పున మొత్తం నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించగా, తాజాగా అనుమతి లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వే సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అడిగిన వెంటనే తక్షణం స్పందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఆరేడు నెలల్లో ఆర్ఓబిల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం మంజూరైన నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి భారం పడదని, తద్వారా నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. వీటిని నిర్మాణం పూర్తయితే రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నుంచి వాహనదారులకు, ప్రజలకు వెసులుబాటు లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మరిన్ని ఆర్ఓబీల నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.

# ఈనెల 19 నుండి ఏపీ ఎప్సెట్ - 2025 ప్రవేశ పరీక్షలు

## -ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ.-విద్యార్థులు, తల్లిదండ్రులు ఒత్తిడికి గురికావద్దని వినతి-9వ సారి జెఎన్టియుకే నిర్వహణ

**కాకినాడ మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఏపీ ఎప్సెట్ - 2025 ప్రవేశ పరీక్షలను జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కళాశాలలో ప్రవేశం కోసం ఈ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో వీసీ ప్రొఫెసర్ ప్రసాద్ ,ఎగ్జామ్ కన్వీనర్ సుబ్బారావు మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు ఈ నెల 19, 20 తేదీల్లో వ్యవసాయ, ఫార్మా విద్యార్థులకు, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ పరీక్షలను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటలు ఐదు గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 145 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాజధాని హైదరాబాదులో రెండు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 3 లక్షల 62 వేల 418 మందికి పైగా నమోదయ్యారని వారిలో ఇంజనీరింగ్కు 2లక్షల 80 వేల 578 మంది, వ్యవసాయ, ఫార్మసీ రంగాలకు 81 వేల 814 మందితో పాటు రెండు పరీక్షలు హాజరయ్యేవారు 912 మంది నమోదు చేసుకున్నారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ఈ నెల 12వ తేదీ నుంచి డౌన్లోడ్ అవకాశం కల్పించామని అలాగే హాల్ టికెట్లు వెనుక చిరునామాతో కూడిన క్యూఆర్ కోడ్ని ఏర్పాటు చేశామన్నారు. హాల్ టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుందని హాజరయ్యే అభ్యర్థి పెన్ను మినహా లోనికి ఏమీ తీసుకురావద్దని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి గంటన్నర ముందుగా లోనికి పంపుతామని, నిమిషం దాటిన లోనికి అనుమతించేది లేదంటూ సుబ్బారావు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన అధికారులతో పరీక్షలు ఏర్పాట్లపై తగు చర్యలను సూచించామని దీనికి తగు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తొమ్మిదో సారి జేఎన్టీయూకే ఈ పరీక్షలను నిర్వహిస్తుందని సుబ్బారావు చెప్పారు. ఈనెల 21వ తేదీన వ్యవసాయ ఫార్మసీలు సంబంధించి, 28న ఇంజనీరింగ్ పరీక్ష సంబంధించి ప్రాథమిక లికీలిని విడుదల చేస్తామన్నారు. నకిలీ వెబ్సైట్లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కన్వీనర్ సుబ్బారావు సూచించారు. జేఎన్టీయూకే వైస్ ఛాన్సర్ సిఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచవద్దని పరీక్ష హాజరైన వారందరికీ వారి ప్రతిభను బట్టి ఆయా కళాశాలలో సీట్లు లభిస్తాయన్నారు. ఆందోళన చెందకుండా పరీక్ష రోజు ముందు రోజు రాత్రి ప్రశాంతంగా నిద్ర పోవాలన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సీట్ల సంఖ్య పెరిగిందని అందువల్ల విద్యార్థులందరికీ సీట్ల అందరికీ వస్తాయని వీసీ అన్నారు. జూన్ నెల నుండి జెఎన్టియు ఆధ్వర్యంలో ఓరియంటల్ కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నామని తద్వారా ఇంటర్ తర్వాత విద్యార్థులు ఏ కోర్సులు తీసుకోవాలో అవగాహన చేసేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ ప్రసాద్ చెప్పారు. ఈ సమావేశంలో రెక్టార్ కెవి రమణ, ఓఎస్డి బి కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సారా రహిత జిల్లాగా పశ్చిమగోదావరి.

## -సారా తయారీలో ఉన్నవారికి ప్రత్యామ్నాయ ఉపాధి కింద రూ.13 లక్షల చెక్కును అందుచేత.-జిల్లాలో ఎక్కడ నాటు సారా తయారీ లేదు.. ఇకముందు కూడా ఎట్టి పరిస్థితుల్లో సారాయి తయారీ కేసు నమోదు కాకూడదు.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




పశ్చిమగోదావరి జిల్లాను సారా రహిత జిల్లాగా ప్రకటించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఇప్పటివరకు వున్న సారా తయారీదారులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవోదయం 2.0 (నాటుసారా నిర్మూలన) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ డిసి బి.శ్రీలత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం సారా రహిత రాష్ట్రంగా మార్చాలని నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. మన జిల్లాలో సారా తయారీ పూర్తిగా నిర్మూలించడం జరిగిందని వెల్లడించారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇక జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ సారా తయారీ, రవాణా, విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ.లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో సారాయి వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో సారాయి ఉనికి కలిగి ఉందని గుర్తించబడిన 5 గ్రామాల్లో ఇప్పటికే గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలించడం జరిగిందన్నారు. చివరిగా 13 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల రూపాయల నమూనా చెక్కును అందజేయడం జరిగింది. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ కుమరేశ్వరన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, సిఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లా పోలీస్ బదిలీలు పారదర్శకంగా



**ఏలూరు మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు జిల్లాలో పోలీస్ సిబ్బంది సాధారణ బదిలీలను పారదర్శకంగా నిర్వహించారు. ఖాళీలు, సీనియారిటీ, గతంలో పని చేసిన ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని, సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసిన వారికి పట్టణ ప్రాంతాల్లో పని చేసే అవకాశం కూడా కల్పించారు. పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు అదే స్టేషన్‌లో కొనసాగకుండా, వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి సిఫార్సులు లేకుండా సరైన విధంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఒకే స్టేషన్‌లో 5 ఏళ్లు పైగా పనిచేస్తున్న వారికి బదిలీ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ బదిలీల ప్రక్రియను ఎస్పీ గారి ఆధ్వర్యంలో న్యాయంగా, పారదర్శకంగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, "బదిలీ అయిన సిబ్బంది కుటుంబాలతో కలిసి కొత్త స్టేషన్ పరిధిలో నివాసం ఉండేలా చూడాలి. ఇది వారి విధి నిర్వహణకు మరియు కుటుంబ జీవనానికి మంచిది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఐటి కోర్ ఇన్చార్జ్ నరేంద్ర, శ్రీరామ్, ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దేశం కోసం సైన్యం - సైన్యం కోసం మనం

## -తిరంగా యాత్రను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్యే శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతిచర్యగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా ప్రపంచానికి మన సైనిక శక్తిని తెలియచేసి... ఇది మన సైనికుల వీరత్వానికి, మన దేశ సార్వభౌమాధికారానికి నిదర్శనమని చాటి చెప్పడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నగరంలో తిరంగ యాత్ర దేశ భక్తుల ర్యాలీ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయన తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో పార్టీ నగర సమన్వయ కమిటీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజలందరికీ గర్వకాణమైన విజయమని, దేశ భద్రతను కాపాడేందుకు త్రివిధ దళాల సంకల్పాన్ని ఈ ఆపరేషన్ పునరుద్ఘాటించిందన్నారు. ఈ అఖండ విజయానికి దేశం మొత్తం సెల్యూట్ చేస్తున్నందున మనమంతా సాయుధ దళాలకు సమిష్టిగా కృతజ్ఞతాభినందనలు తెలియచేయాల్సిన అవసరం ఉందని, ఆపరేషన్ సిందూర్ అఖండ విజయం సాధించడం పట్ల మన దేశ సాయుధ దళాల శౌర్యం, ధ్కైర్యం, త్యాగాలను గౌరవించడానికి తిరంగ యాత్ర నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ తిరంగ యాత్ర శనివారం సాయంత్రం 4 గంటలకు పుష్కరాల రేవు నుంచి కోటగుమ్మం మెయిన్ రోడ్డు మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకూ కూటమి నాయకులు, ప్రజలతో కలిసి జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల జెండాలు లేకుండా సుమారు 5 వేల జాతీయ పతాకాలతో ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మన సైనికులకు, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్థన తెలియజేస్తూ.. తిరంగా యాత్ర నిర్వహించి భారత్ సైన్యంతో మేము ఉన్నామనే సంకేతం ఇచ్చేందుకే ఈ ర్యాలీ నిర్వహించడం జరగుతోందన్నారు. దేశం మొత్తం ఆపరేషన్ సింధూర్ వెంటే ఉంది అంటూ మన త్రివిధ దళాల సైన్యానికి మనో ధ్కైర్యాన్ని, కొండంత ఉత్సాహాన్ని కల్పిస్తూ.. మన జాతీయ జెండాను చేత పట్టుకుని మనం, మన స్నేహితులు, అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, మన కర్తవ్యాన్ని నిర్వహించే ఈ ర్యాలీకి బాధ్యత కలిగిన దేశ పౌరులంతా హాజరుకావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం నగరంలో నిర్వహించడబోయే మినీ మహానాడు, ఈ నెల 27, 28 తేదీల్లో కడపలో జరగబోయే మహానాడుకు రాజమహేంద్రవరం నుంచి ఎంత మంది వెళ్లాలి, ఎలా వెళ్లాలనే తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, దొండపాటి సత్యంబాబు, నల్లం శ్రీను, రాచపల్లి ప్రసాద్, మాటూరి రంగారావు, నిమ్మలపూడి గోవింద్, కంటిపూడి శ్రీను, కొల్లి బుజ్జి, ద్వారా పార్వతి సుందరి, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, శెట్టి జగదీష్, కురుమిల్లి విజయశేఖర్, మొకమాటి సత్యనారాయణ, చాపల చిన్నరాజు, జవ్వాది మురళి, సయ్యద్ అప్సరి, మదీనా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ పరిశ్రమలను ప్రోత్సహిద్దాం : జేసి




**రాజమహేంద్రవరం, మే 16 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక సాధికారితకై వ్యవసాయ అనుబంధ రంగాలవారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్డిఏ, మెప్మా , బ్యాంకర్లతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జేసి చిన్న రాముడు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలి అనే ముఖ్యమంత్రి సంకల్ప సాధనలో భాగంగా మే నెలాఖరు నాటికి రెండు వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ లక్ష్యం సాధనకై బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే ఆయా శాఖల ఆధ్వర్యంలో యూనిట్స్ స్థాపన కోసం మండల పరిధిలో లక్ష్యాల్ని నిర్దేశించినట్లు తెలియ చేశారు. వ్యవసాయం రంగంలో జీవనోపాధికి సంబంధించి వ్యవసాయ పరికరాల కొనుగోలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సాహం, ప్రాసెసింగ్, బ్రాండిరగ్, నిల్వ, మార్కెటింగ్, విలువ ఆధారిత జోడిరపులను విస్తృత పరచాల్సి ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, డ్రోన్‌ల ప్రోత్సాహం, మిల్లెట్ ఆధారిత వ్యవస్థాపకత విస్తీర్ణాన్ని పెంచడపై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. ఉద్యానవన కార్యకలాపాలు, రక్షిత సాగు, సమగ్ర పంట పద్ధతులు, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ఏర్పాటు చేయడం, రైతులలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక కార్యక్రమాలలో పాల ఉత్పత్తి పెంపు, స్థిరమైన ఆదాయ వనరుల సృష్టిలో భాగంగా డెయిరీ యూనిట్లు, మినీ డెయిరీలు, పశుగ్రాసం పెంపకం తో పాటు క్షేత్ర స్థాయి నుంచి సరైన శిక్షణ అందించవలసి ఉంటుందన్నారు. ఆక్వా కల్చర్ ప్రణాళికలు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద యూనిట్లను ప్రోత్సహించడం, మత్స్య సంపద జీవనోపాధి పెంపుకు అవకాశాల నేపథ్యంలో ఎస్ హెచ్ జి . మహిళలకు సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించాలి అని పేర్కొన్నారు. సెరికల్చర్ , పర్యాటక , చేనేత రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించాలని, అందుకు మద్దతుగా బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించడంలో ముందుకు రావాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు పరిశ్రమలు స్థాపించే విధంగా డిఆర్‌డిఏ, మెప్మా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మహిళలను ఎంపిక చేసి బ్యాంకుల్లో రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల ఆఖరికి 2000 మంది పరిశ్రమ స్థాపించే విధంగా రుణాలు మంజూరు చేయా లని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం డివి ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి ఎంవివిఎస్ మూర్తి, సిడ్బి నోడల్ అధికారి టి శ్రీనివాస రావు, మెప్మా ఏవో, కె శ్యైలజ, పిడి ఎపిఎంపీ ఏ దుర్గేష్, డిపిఎంలు బి హేమంత్, ఏ శ్రీనివాసరావు, ఈ శ్రీనివాస బాబు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# అనంతలో మంత్రి నారా లోకేష్ కు జన నీరాజనం

## - తపోవనం సర్కిల్లో భారీ గజ మాలలు వేసి అభిమానం చాటుకున్న దగ్గుపాటి



**అనంతపురం, మే 16(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న మంత్రికి తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్ లో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు కేఎం జఖీవుల్లా కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి ముందుగా జఖీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. జఖీవుల్లా తండ్రి మాజీ ఎంపీ కేఎమ్ సైపుల్లా ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో చర్చించారు

# రామమ్మగూడెం గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



**టి.నర్సాపురం, మే 16 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలంలోని ఎపిగుంట పంచాయతీ గిరిజన గ్రామం రామమ్మగూడెం గ్రామాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు. నేరుగా ప్రధాన రహదారి నుండి రామమ్మగూడెం గ్రామానికి ఎమ్మెల్యే గ్రామస్థులతో కాలిబాటన వెళ్లారు. రోడ్లు అలాగే గృహాలు, మంచినీటి సమస్యలపై గ్రామస్థులు చెప్పిన ఫిర్యాదుల మేరకు పరిశీలించారు. తదనంతరం గ్రామా సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి త్వరితగతిన నివేదిక అందజేయాలని కోరారు. ప్రధాన రహదారి నుండి గ్రామనికి రోడ్డు వేయమని నేరుగా టెండర్లను పిలిచి రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి అక్కడ గిరిజనులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అలాగే అంగన్వాడీ మరియు ప్రైమరీ స్కూల్ కూడా ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. నేరుగా గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీ కమిటీలను త్వరితగతిన పూర్తి చెయ్యండి

## -నియోజక వర్గ పరిశీలకులు బోళ్ల వెంకటరమణ



**పెద్దాపురం, మే16(తెలుగు రాష్ట్రం విలేఖరి):**

నియోజకవర్గ పరిధిలోని సామర్లకోట పట్టణంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్ కార్యాలయంలో శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం జరిగింది. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ పాల్గొని మండల పార్టీ కమిటీలు త్వరితగతిన పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు పట్ల కొరవడిన సహకారం

## -అప్పుల వసూళ్లలో నిబంధనలకు తూచ్-వివాదాస్పదంగా జీలుగుమిల్లి సొసైటీ అధికారుల తీరు



**జీలుగుమిల్లి, మే 16(తెలుగురాష్ట్రం విలేకరి):**

చిన్న, సన్న కారు రైతుల అభివృద్ధికి తోడ్పడాల్సిన సహకారం సంఘం అధికారుల తీరు పలు వివాదాలకు తావిస్తుంది. పైగా ఓ కుటుంబానికి చెందిన తనక పెట్టిన భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, ఆయా భూములు కొనుగోలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గ్రామంలో ఇటీవల మైక్ ప్రచారం చేయడంపై సొసైటీ తీరు మరింత చర్చనీయాంశంగా మారింది. రుణాలు ఇచ్చి దశబ్దాలు దాటుతున్న నేటికీ అవి వసూళ్ళు కాక పోవడానికి ప్రధాన కారణం ఆ అధికారి స్థానికత కారణం అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన అప్పులు కోట్లలో ఉండటం, రుణాలు బినామీల రూపంలో ఉండటం సహకార సంఘానికి సవాల్ గా మారాయని పలువురు పేర్కొంటున్నారు. రుణాల మంజూరులో భూమి తనకా నిబంధన ఉన్నప్పటికీ ఆధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తన మిత్రులకు, బంధువులకు, చివరకు సొసైటీలో పనిచేసే పలువురు ఉద్యోగులు కూడా రణగ్రస్తులుగా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. వీరు నేటికీ ఒక్క రూపాయి కట్టకుండా సంఘానికి డిఫాల్ట్ ర్లుగా ఉన్నారంటే కార్యదర్శి ఏకస్వామ్య నిర్ణయాలే కారణం అని పలువురు ఆరోపిస్తున్నారు. ఈయన వ్యవహార శైలి వల్లే అప్పుల సహకార సంఘానికి గుదిబండల్లా మారాయనే ఆరోపణలు లేకపోలేదు. ఏళ్ల తరబడి తిష్ట వేసిన కార్యదర్శిజీలుగుమిల్లి సహకార సంఘం అధికారిగా ఉద్యోగం వచ్చినప్పటి నుండి ఇక్కడే తిష్ట వేయడం గమనార్హం, ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం అయినప్పటికీ, సొసైటీ స్థాపించినప్పటి నుండి ఈయనే వన్ అండ్ ఓన్లీ గా వ్యవహరించడం కూడా ప్రధాన కారణమనే సందేహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. దీంతో చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు సొసైటీ అప్పులు మొండి బకాయిలుగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే సొసైటీకి బకాయి పడ్డ రైతులు గత కొంతకాలంగా వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం, కనీసం పెట్టుబడుల కూడా రాకపోవడంతో ఈ సొసైటీ పరిధిలో చాలామంది రైతులు అప్పులు ఊబిలో పడి కుట్టుమిట్లాడుతున్నారనేది జగమెరిగిన సత్యం, ఇలాంటి విపత్కార పరిస్థితిలో ప్రభుత్వం బకాయిల చెల్లింపులో వన్-టైం సెటిల్మెంట్ విధానాన్ని అమలు చేస్తే ఇటు రైతులకు, అటు సొసైటీకి మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు సూచిస్తున్నారు. దీర్ఘకాలిక రుణాలు వసూళ్లలో ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా ప్రత్యేక కార్యచరణ విధానాన్ని అమలు చేయాలని రైతుల కోరుతున్నారు. ఇదిలా ఉంటే నిబందనలు అతిక్రమించిసొసైటీకి తనఖా పెట్టిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఓ కుటుంభపై మైక్ ద్వారా ప్రచారం చేసి, పరువు సంబంధించిన నేపథ్యంలో ఇందుకు కారకులైన వారిపై బధిత కుటుంబం ఉన్నత న్యాయస్థానం ఆశ్రయిస్తున్నట్లు సమాచారం.


# సారు మా ఊరికి మంచి నీటి కష్టాలు తీర్చరు



**చింతలపూడి, మే 16 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

చింతలపూడి మండలం నామవరం గ్రామంలో ఏ కాలంలోనైనా మంచినీటి కష్టాలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గత రెండు మూడు వారాలుగా గ్రామంలో నీళ్లు రాక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఎందుకు రావడం లేదు అని అడిగితే మోటార్ పోయింది అని సమాధానం వస్తుందని గ్రామస్తులు అంటున్నారు. నెలలో రెండు మూడు సార్లు మోటార్ కంప్లైంట్ వస్తుందని, కొన్నేళ్ల నాటి మోటార్ ని రిపేర్ చేపిస్తున్నారే గాని కొత్త మోటార్ ఎందుకు వేయడం లేదు అని గ్రామస్తులు వాపోతున్నారు. చింతలపూడి నియోజకవర్గం లో అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామం నామవరం, పేరుకే పంచాయితీ, సమస్యలు మాత్రం ఎక్కడివక్కడే అంటున్నారు గ్రామస్తులు. మళ్ళీ మళ్ళీ ఇలాంటి మంచినీటి కష్టాలు రాకుండా సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంచినీరు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మండల అధ్యక్షుడు నాగరాజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బాలరాజు



**టీ. నర్సాపురం, మే 16 (తెలుగురాష్ట్రం విలేకరి):**

టి. నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడపా నాగరాజు పుట్టినరోజు వేడుక మండల జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు,ఏజన్సీ టైగెర్ కరాటం రాంబాబు,జనసేన జిల్లా కార్యదర్శి, ప్రధానకార్యదర్శులు గడ్డమనగు రవికుమార్, కరాటం సాయి పాల్గొన్నారు. మొదటగా టి.నర్సాపురం వద్ద పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి పూల బోకేలతో సత్కరించారు. అనంతరం టి.నరసాపురం నుండి ఎపి గుంట, శ్రీ రామవరం వరకు కార్లు బైకులతో ర్యాలీ వెళ్లారు. అనంతరం ఎపిగుంట గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంకి అడపా నాగరాజు కూటమి నాయకులతో ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామవరం గ్రామంలో మండల ప్రెసిడెంట్ నాగరాజు ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమ వేదిక వద్దకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కరాటం రాంబాబు, ముఖ్య నాయకులూ చేరుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు. టి.నరసాపురంలో జనసేన పార్టీని ఇంత బలంగా తయారు చేసిన మండల అధ్యక్షులు నాగరాజుకు పోలవరం నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకుల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం లో ఎన్నో రకాల సమస్యలను తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం అని, ఎన్డీయే ప్రభుత్వం యొక్క అభివృద్ధిని ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం అన్నారు. మరో నాలుగేళు కూడా ప్రజల్లో ఉంటూ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అంటే జీవిత కాలం గుర్తుండేలా నియోజకవర్గం లో అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మండల పార్టీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే డెంగ్యూ నివారణ

## -ఎంపీపీ గోము వెంకటలక్ష్మి



**రాజవొమ్మంగి, మే 16(తెలుగు రాష్ట్రం విలేకరి):**

మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునప్పుడే డెంగ్యూ నివరించడమే కాకుండా దోమల వల్ల వచ్చే అనేక రోగాలు అరికట్టవచ్చని ఎంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని లాగరాయి పిహెచ్సీ పరిధిలో గలాకింద్ర గ్రామంలో మెడికల్, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు డెంగ్యూ నివారణపై శుక్రవారం ర్యాలీ నిర్వహించి డెంగ్యూను ఓడించండి, పరిశీలించండి, శుభ్రం చేయండి, మూత పెట్టండి అనే నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా సోకకుండా పరిసరాలు, నివాసాలు ఇంటి చుట్టూ పరిశుభ్రం చేసి ఉంచుకోవాలి. దోమలు మందు పిచికారీ సమయంలో ప్రజలు సహకరించి ఇంటి బయటే కాకుండా ఇంటి లోపల కూడా పిచికారీ చేయించుకొని ఆహారపదార్థాలు, వండే పాత్రలుపై మూతలు ఉంచి,ఇంటి మధ్య నీటి నిల్వలు లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, మెడికల్ సిబ్బంది జీడీ కృపానందం, యం. సోమినాయడు, సి హెచ్ రామిరెడ్డి, యం. దుర్గాప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న దాత సుఖీభవ పథకం సద్వినియోగం చేసుకోండి

## -వ్యవసాయ శాఖ అధికారిణి ప్రశాంతి




**దేవీపట్నం, మే 16 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అన్నదాత సుఖీభవ వ్యవసాయ పెట్టుబడులు నిమిత్తం మూడు విడతలగా వారి ఖాతాల్లో జమ చేయబడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది .ఈ ఆదేశాల మేరకు దేవీపట్నం మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్. ప్రశాంతి మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సహాయ నిమిత్తం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించ బడుతుంది అని ఈ పథకం ద్వారా రైతులకు సంవత్సర కాలంలో 20వేల రూపాయలు పెట్టుబడి సహాయంగా ఇవ్వడం జరుగుతుంది. ఇందులో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మరియు 6000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం కలిపి మొత్తంగా మూడు విడతల్లో 20 వేల రూపాయలు రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో అన్నదాత సుఖీభవ పథకానికి మొదటిసారిగా నమోదు చేసుకునేందుకు ఆన్లైన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది.వెబ్ లాండ్,ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతుల నమోదు ప్రక్రియ జరుతున్నది. కావున రైతులందరూ తమ యొక్క భూ సంబంధిత పత్రాలతో రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా కోరారు. నమోదుకు చివరి తేదీ మే 20అన్నదాత సుఖీభవ పథకానికి నమోదు చేసుకొనుటకు కావలసిన పత్రాలు 1. రైతు ఆధార్ కార్డు జిరాక్స్ ,2. 1బి జిరాక్స్,3. బ్యాంకు అకౌంట్ పుస్తకం మొదటి పేజీ జిరాక్స్ సంబంధిత పత్రాలు తీసుకుని రావాలని తెలియజేశారు.

# సకాలంలో రేషన్ అందించాలి

## -ప్రాజెక్టు అధికారి సింహాచలం



**రంపచోడవరం, మే 16 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

ఏజెన్సీలోని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి నెల రేషన్ బియ్యం సకాలంలో అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ నిరుపేదలకు ప్రతిరోజు భోజనానికి ఇబ్బంది లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతి నెల నిబంధనల ప్రకారం ఇండ్ల దగ్గరకు వెళ్లి బియ్యం అందజేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్రతి నెల సివిల్ సప్లై, జిసిసి డియర్ డిపోల అదేవిధంగా వాహనాల ద్వారా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎక్కడికక్కడ రేషన్ బియ్యం సకాలంలో పంపిణీ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకొని మీ మీ కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు.

# మ్యాచ్ మళ్లీ రద్దు..?

## చిన్నస్వామి గ్రౌండ్‌లో ఈత కొడుతున్న ఆర్సీబీ బీస్ట్

**ఐపీఎల్ 2025 పునఃప్రారంభం తో క్రికెట్ అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌కు భారీ వర్షం అడ్డంకిగా ఉంది. అయితే, ఆర్సీబీ ఆటగాడు టిమ్ డేవిడ్ వర్షాన్ని ఆనందంగా ఆస్వాదిస్తున్న వీడియో వైరల్ గా మారింది. దాని గురించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి..**



ఐపీఎల్ 2025 సీజన్ మళ్లీ తిరిగి ఆరంభం కాబోతుందని క్రికెట్ అభిమానులంతా ఫుల్ హ్యాపీగా ఉన్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా ఆగిన ఐపీఎల్ రేపటి(మే 17, శనివారం) రీస్టార్ట్ కానుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్‌తో మళ్లీ ఐపీఎల్ హంగామా షురూ అవుతుంది. అయితే క్రికెట్ ఆశలపై నీళ్లు చల్లుతూ బెంగళూరులో భారీ వర్షం కురుస్తుంది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ కూడా రద్దు అవుతుందా అనే భయం అభిమానుల్లో కలుగుతోంది.


అయితే.. మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనే విషయం పక్కనపెడితే బెంగళూరులో కురుస్తున్న వర్షానికి ఓ ఆర్సీబీ ప్లేయర్ మాత్రం ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నాడు. అతనెవరో కాదు ఆర్సీబీ బీస్ట్ టిమ్ డేవిడ్. అద్భుతమైన షినిషింగ్ చేస్తూ సూపర్ హాట్ ఫామ్‌లో ఉన్న డేవిడ్ బెంగళూరులో కురుస్తున్న వర్షానికి చిన్నస్వామి స్టేడియంలో గ్రౌండ్‌ను కవర్స్‌తో కవర్ చేశారు. వాటిని నీళ్లు నిలిచి ఉన్నాయి. ఆ నీళ్లపై టిమ్ డేవిడ్ సరదాగా డై చేస్తూ ఎంజాయ్ చేశాడు. ఆ వీడియోలో టిమ్ డేవిడ్‌ను చూస్తుంటే.. ఒక బీస్ట్‌ను చూసినట్లు ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

భారీ కటౌట్‌తో షర్ట్ లేకుండా డేవిడ్ అలా నడిచివస్తుంటే వామ్మో మామూలుగా లేదు. హాలీవుడ్ హీరోలకు ఏ మాత్రం తీసిపోని కటౌట్ నీది బ్రో అంటూ ఆర్సీబీ ఫ్యాన్స్ డేవిడ్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు. అయితే.. బెంగళూరులో కురుస్తున్న వర్షానికి ఆర్సీబీ ఫ్యాన్స్ వరీ అవుతున్నా.. వాళ్లు ఒక విషయం తెలుసుకోవాలి. దేశంలోనే మంచి డ్రైనేజీ వ్యవస్థ కలిగిన క్రికెట్ స్టేడియం చిన్నస్వామి స్టేడియం. సో డోంట్ వరీ. మ్యాచ్‌కి అరగంట ముందు వర్షం ఆగినా.. గ్రౌండ్ రెడీ అయిపోతుంది. అంత అద్భుతమైన డ్రైనేజీ సిస్టమ్ ఉంది. సో.. కంగారు అవసరం లేదు.. టిమ్ డేవిడ్‌లా మీరు కూడా వర్షాన్ని ఎంజాయ్ చేయండి చాలు.

# పోరుకు రెయిన్ ఎఫెక్ట్!

## మ్యాచ్ వాషౌట్ అయితే రెండు జట్లకు నష్టమే..

**భారత్-పాక్ ఉద్రిక్తతల తర్వాత మళ్లీ ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025లో RCB మరియు KKR మధ్య మ్యాచ్‌కు బెంగళూరులో వర్షం ముప్పు కలుగుతోంది. మే 17న 65% వర్షాభావ సూచన ఉండగా, చిన్నస్వామి స్టేడియం డ్రెయినేజ్ సిస్టమ్ మ్యాచ్ కొనసాగే అవకాశాన్ని నిరోధించదు. మ్యాచ్ వాషౌట్ అయితే RCBకు ప్లేఆఫ్స్ టికెట్ ఖాయం కాగా, KKRకు ఇది పెద్ద ఎదురుదెబ్బ. పూర్తిగా మ్యాచ్ జరగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు, ఎందుకంటే విజయం RCBను టాప్ 2లోకి దూసుకుపోయేలా చేస్తుంది.**



భారతీయ క్రికెట్ ప్రియుల కోసం శుభవార్త.. భారత్-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల కారణంగా తాత్కాలికంగా నిలిపివేయబడిన ఐపీఎల్ 2025 మళ్లీ మే 17న తిరిగి ప్రారంభం కానుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB), కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR) మధ్య హై-వోల్టేజ్ మ్యాచ్ మ. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌పై ఒక పెద్ద ముసుగులా వర్ష భయం నలుగుతోంది. బెంగళూరులో మే 17న సాయంత్రం సమయంలో భారీ వర్షాలు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు కురిసే అవకాశం 65%గా ఉందని వాతావరణ శాఖ సూచించింది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా నగరంలో వర్షాలు కురుస్తుండటంతో అభిమానులు "ఈ మ్యాచ్ వాషౌట్ అయ్యే అవకాశముందా?" అనే ప్రశ్నతో ఎదురుచూస్తున్నారు.

### బెంగళూరు వాతావరణ పరిస్థితులు

మే 17న వర్షం వచ్చే అవకాశం 65%గా ఉంది. ఉష్ణోగ్రత: పగలు 31C, రాత్రి 22C గా ఉండనుంది. ఇక తేమ శాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సాయంత్రం 7:30కి మ్యాచ్ ప్రారంభం కావలసిన సమయానికి మెరుపులు, వర్ష సూచనలున్నాయి. చిన్న అంచనాలతోనైనా మ్యాచ్ జరగే అవకాశాన్ని తగ్గించలేము. చిన్నస్వామి స్టేడియంలోని డ్రెయినేజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యుత్తమంగా పరిగణించబడుతుంది. వర్షం ఆగిన వెంటనే మైదానాన్ని తక్కువ సమయంలో ఆడటానికి సిద్ధం చేయవచ్చు. అయినా, మ్యాచ్ పూర్తిగా జరగకపోయినా, తగ్గించిన ఓవర్లతో అయినా మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉంది.

### మ్యాచ్ వాషౌట్ అయితే ఎలా ?

మ్యాచ్ వాషౌట్ అయితే, రెండు జట్లు ఒక్కో పాయింట్‌ను పంచుకుంటాయి. ఇది ఇప్పటికే అంచున ఉన్న KKR ప్లేఆఫ్స్ ఆశలపై నీళ్లు చల్లుతుంది. RCB అయితే 17 పాయింట్లకు చేరుకుంటుంది, ఇది ప్లేఆఫ్స్‌కు దాదాపు అర్హత పొందినట్లే. టాప్ ఫోర్‌లో స్థానం దాదాపుగా ఖాయమవుతుంది. టాప్ 2లోకి ప్రవేశించాలంటే ఇంకో మ్యాచ్ లేదా రెండింటిలో గెలవాల్సి ఉంటుంది. వర్షం వలన మిగతా మ్యాచ్‌లలో ప్రయోగాలకు లేదా ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశమూ ఉంటుంది. SRH మరియు KKRతో మిగిలిన మ్యాచ్‌లు గెలిస్తే టాప్ 2లోకి వెళ్ళే అవకాశం. నెట్ రన్ రేట్ టాప్ 2పై ప్రభావం చూపొచ్చు. వర్షం వల్ల గెలవాల్సిన ఒత్తిడి లేకుండా జట్టు యాజమాన్యం వ్యూహాత్మకంగా అడుగులు వేయగలదు.

ఈ నేపథ్యంలో, RCB అభిమానులు మాత్రం వర్షం పడకూడదనీ, పూర్తి మ్యాచ్ జరగాలని ఆశిస్తున్నారు. ఎందుకంటే విజయం సాధిస్తే RCBకు ప్లేఆఫ్స్ టికెట్‌తో పాటు టాప్ 2 ఆశలపై మరింత బలమైన ఆధారం లభిస్తుంది. చూడాలి మరి రేపు వర్షం మ్యాచుకు అడ్డంకిగా మారుతుందా లేక మ్యాచ్ పూర్తి సజావుగా జరుగుతుందా అనేది తెలియాలంటే మ్యాచ్ సమయం వరకు వేచి చూడాల్సిందే.

# 10వ తరగతిలోకి ఎంటరైన ఐపీఎల్ సెన్సేషన్..

## వైభవ్ సూర్యవంశీ స్కూల్ ఫీజు ఎంతో తెలుసా?

**వైభవ్ సూర్యవంశీ 14 సంవత్సరాల వయసులో భారత క్రికెట్‌లో కొత్త సంచలనంగా మారాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్నప్పుడు, అతను 35 బంతుల్లో సెంచరీ సాధించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ తన క్రీడలకు మాత్రమే కాకుండా తన వ్యక్తిగత జీవితానికి కూడా వార్తల్లో నిలిచాడు. దీంతో ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ చదువుల గురించి మాట్లాడితే %జదీూజు% 10వ తరగతి బోర్డు పరీక్షలలో ఫెయిల్ అయ్యాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అయితే, అతను ఈ సంవత్సరం 10వ తరగతి చదవనున్నాడు. కానీ, వైభవ్ ఎక్కడ చదువుతున్నాడో, అతని స్కూల్ ఫీజు ఎంత? ఇప్పుడు తెలుసుకుందాం..**

### వైభవ్ సూర్యవంశీ స్కూల్ ఫీజు ఎంత?

వైభవ్ సూర్యవంశీ బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్ గ్రామానికి చెందినవాడు. చిన్న వయసులోనే క్రికెట్ ప్రపంచంలో తనదైన ముద్ర వేశాడు. వైభవ్ సూర్యవంశీ సమస్తిపూర్ జిల్లాలోని తాజ్‌పూర్‌లోని మోడెస్టీ స్కూల్ విద్యార్థి, ఈ సంవత్సరం 10వ తరగతిలో చేరాడు. అంటే అతను 2026లో 10వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరవుతాడు. మీడియా నివేదికల ప్రకారం, మోడెస్టీ స్కూల్ అడ్మిషన్ ఫీజు లేదు. ట్యూషన్ ఫీజుగా ప్రతినెలా రూ. 2500లు చెల్లించాల్సి ఉంది. అలాగే, ఎగ్జామినేషన్ ఫీజుల కింద రూ. 1000లు, ఆక్టివిటీస్ ఫీజులో భాగంగా రూ. 3000లు చెల్లించాలి. వైభవ్ ఉదయాన్నే నిద్రలేచి చదువులో మునిగిపోతాడు. వైభవ్ రోజు ట్యూషన్ తరగతులతో ప్రారంభమవుతుందని అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇందుకోసం స్పెషల్‌గా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది.

వైభవ్ సూర్యవంశీ ప్రధాన దృష్టి క్రికెట్‌పైనే పెట్టాడు. కానీ, అతను తన చదువుపై కూడా పూర్తి శ్రద్ధ చూపుతున్నాడు. అతను ఇటీవలే 9వ తరగతి పాసయ్యాడు. వైభవ్ కథ ప్రత్యేకమైనది. ఎందుకంటే అతను ఇంత చిన్న వయస్సులోనే చదువు, క్రికెట్ మధ్య అద్భుతమైన సమతుల్యతను సృష్టించాడు. అతను ఉదయాన్నే నిద్రలేచి, ట్యూషన్ తీసుకుని, క్రికెట్ ప్రాక్టీస్‌కు బయలుదేరుతాడు. అయితే, వైభవ్ క్రికెట్ ప్రాక్టీస్‌కు ఎక్కువ సమయం కేటాయిస్తాడు. కాబట్టి, అతని కుటుంబం చదువు కోసం పెద్దగా ఒత్తిడి చేయదు.

# కెరీర్ మొత్తం వివాదాలే..

## ఆ రూల్స్ బ్రేక్‌తో నిషేధం కూడా.. కట్‌చేస్తే..

## తొలిసారి ఐపీఎల్‌లో లక్కీ ఛాన్స్



**ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ జట్టు చాలా మంచి లయలో ఉంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 16 పాయింట్లు సాధించింది. గ్రూప్ దశలో గుజరాత్ టైటాన్స్ ఇంకా 3 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కాబట్టి ఆర్సీబీ ప్లేఆఫ్స్‌కు చేరుకోవడానికి అతిపెద్ద పోటీదారులలో ఒకటిగా నిలిచింది. ఈ కారణంగా జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ కోసం తన సన్నాహాలను ముమ్మరం చేసింది. నిజానికి, ఆర్సీబీ స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోస్ బట్లర్ ప్లేఆఫ్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. గుజరాత్ కూడా అతని స్థానంలో ఆటగాడిని ప్రకటించింది. వివాదాలతో సుదీర్ఘ చరిత్ర ఉన్న బట్లర్ స్థానంలో గుజరాత్ ఒక ఆటగాడిని ఎంపిక చేయడం గమనార్హం.**

### మొత్తం జట్టు ప్రాణాలను ప్రమాదంలో పడేసిన వ్యక్తి గుజరాత్‌లోకి ఎంట్రీ..

గుజరాత్ టైటాన్స్ జట్టులో జోస్ బట్లర్ స్థానంలో శ్రీలంక వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ కుశాల్ మెండిస్‌ను చేర్చుకున్నట్లు ప్రకటించింది. కుసల్ మెండిస్ మే 26న గుజరాత్ జట్టులో చేరనున్నాడు. ఈ కారణంగా అతను పాకిస్తాన్ సూపర్ లీగ్ నుంచి నిష్క్రమించాలని నిర్ణయించుకున్నాడు. నిజానికి, %ఱూూ% 2025లో, అతను క్వెట్టా గ్లాడియేటర్స్ తరపున ఆడుతున్నాడు. కానీ, ఐపీఎల్ లాగానే, పీఎస్ఎల్ సస్పెన్షన్ తర్వాత, అతను తన దేశానికి తిరిగి వచ్చాడు. ఇప్పుడు పీఎస్ఎల్‌ను వదిలి ఐపీఎల్‌లో ఆడాలని నిర్ణయించుకున్నాడు. అతను తొలిసారి ఐపీఎల్‌లో భాగం కాబోతున్నాడు.

కుశాల్ మెండిస్‌కు వివాదాలతో సుదీర్ఘ చరిత్ర ఉంది. 2021 సంవత్సరంలో, అతను మొత్తం జట్టు ప్రాణాలను ప్రమాదంలో పడేశాడు. నిజానికి, అప్పుడు శ్రీలంక జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లింది. కరోనా కారణంగా జట్టు బయో-బబుల్‌లోనే ఉండాల్సి వచ్చింది. కానీ ఆ సమయంలో, కుశాల్ మెండిస్, ఇద్దరు తోటి ఆటగాళ్లతో కలిసి, బయో-బబుల్‌ను బ్రేక్ చేసి హోటల్ నుంచి బయటకు వెళ్లాడు. అతను దర్హామ్ వీధుల్లో తిరుగుతూ కనిపించాడు. ఆ తర్వాత శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ ముగ్గురు ఆటగాళ్లపై కీలక చర్యలు తీసుకుని అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఒక సంవత్సరం పాటు నిషేధించింది.

### హిట్ అండ్ రన్ కేసులో కూడా..

2020 సంవత్సరంలో కూడా కుశాల్ మెండిస్ అకస్మాత్తుగా వెలుగులోకి వచ్చాడు. ఆ సమయంలో అతను సైకిల్ పై వెళ్తున్న 64 ఏళ్ల వ్యక్తిని తన కారుతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో, వృద్ధుడు అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు హిట్ అండ్ రన్ కేసులో ఆటగాడిని అరెస్టు చేశారు. తన కెరీర్ గురించి మాట్లాడితే, మెండిస్ శ్రీలంక తరపున 71 టెస్టుల్లో 4668 పరుగులు, 143 వన్డేల్లో 4429 పరుగులు చేశాడు. అతను 76 టీ20ల్లో 1920 పరుగులు చేశాడు.

# ఆర్‌సీబీతో కీలక పోరు.. కేకేఆర్ ప్లేయింగ్ XIలో మూడు మార్పులు.. ఎవరొచ్చారంటే?



**భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి ముగిసిన తర్వాత, మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మే 17 నుంచి ప్రారంభమవుతుంది. కాగా, మే 8న, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ కింగ్స్ vs ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అకస్మాత్తుగా మధ్యలో ఆగిపోయింది. దీంతో బీసీసీఐ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి IPL 2025ని ఒక వారం పాటు వాయిదా వేసిన సంగతి తెలిసిందే.**


ఇప్పుడు IPL 2025 రెండవ దశలో, మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఇది రాత్రి 7:30 నుంచి ఎం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు కేకేఆర్ ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉందో ఓసారి చూద్దాం..

### కోల్‌కతా సమస్యలను మరింత పెంచిన మొయిన్..!

అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా నైట్ రైడర్స్ చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ చివరి మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత ప్లేఆఫ్‌కు వారి మార్గం చాలా కష్టంగా మారింది. కేకేఆర్‌కి ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. రెండింటిలోనూ గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉండొచ్చు.


తెలుగురాష్ట్రం
దినపత్రిక

## నాక్కూడా కొన్ని ఫాంటసీలున్నాయి: షారుఖ్ ఖాన్




హిందీ హీరో షారుఖ్ ఖాన్ జీవితంలో ఫాంటసీలు (ఊహలు) ఎంత ముఖ్యమో వివరిస్తూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇవి కేవలం కలలకు మాత్రమే పరిమితం కావని, మానవ అనుభవంలో ఒక కీలకమైన అంశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఫాంటసీ(%ఝుఖ్ఝు-ం౨%)లు అనేవి ఒక వ్యక్తి యొక్క ఊహాశక్తికి సంపూర్ణమైన, చైతన్యవంతమైన వ్యక్తీకరణ అని, అవి ఆత్మకు నూతనోత్తేజాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఫాంటసీలు ఉంటాయని, అవి కాలాతీతమైనవని, సార్వత్రికమైనవని షారుఖ్ తెలిపారు. షారుఖ్ ఖాన్ సన్నిహితురాలు, ప్రముఖ ఫిల్మ్‌మేకర్ ఫరా ఖాన్ కింగ్ ఖాన్ ఫాంటసీల గురించి మాట్లాడుతున్న ఒక వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ క్లిప్‌ను షేర్ చేస్తూ ఫరా ఖాన్, "షారుఖ్, నేను నిన్ను ఫాంటసీ గురించి నీ అభిప్రాయం ఏంటి అని మాత్రమే అడిగాను. నువ్వేమో ఫాంటసీ మీద సినిమానే చేసేశావు" అని సరదాగా రాసుకొచ్చారు. ఈ వీడియోలో, 'పఠాన్' నటుడు తనకు కూడా కొన్ని ఫాంటసీలు ఉన్నాయని, అవి సృజనాత్మకతను, అభిరుచిని సజీవంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పంచుకున్నారు. ఓ బిస్కెట్ వాణిజ్య ప్రకటనలో భాగంగా రూపొందించిన ఈ వీడియోలో షారుఖ్ ఇలా అన్నారు."ఫాంటసీ గురించి మీరేమనుకుంటున్నారు? నా అభిప్రాయం ప్రకారం, ఫాంటసీ అనేది కలల కంటే ఒక అడుగు ముందుంటుంది. ఫాంటసీ దానంతట అదే నృత్యం చేస్తుంది. కలలు అసంపూర్ణమైనవి, ఫాంటసీ సంపూర్ణమైనది. జీవించడానికి దాన్ని వినండి మిత్రమా. ఫాంటసీ అవసరం. ఫాంటసీకి వయసు లేదు, జీవిత దశ లేదు. ప్రతి వ్యక్తికీ ఫాంటసీపై హక్కు ఉంటుంది. నాక్కూడా కొన్ని ఫాంటసీలున్నాయి" అని చెప్పారు. మాట్లాడుతూ ఎవరికైనా సందేహం ఉందా? మీరు రోడ్డుపై ట్రాఫిక్‌లో చిక్కుకున్నప్పుడు,ఫాంటసీలోకి వెళ్లి గ్రహాంతరవాసులతో పోరాడండి, లేదా ఏదైనా ఇతర విశ్వంలో చిక్కుకుపోండి.కొన్నిసార్లు విలన్‌గా ఉండండి. లేదా రొమాంటిక్ సినిమాలో షారుఖ్ ఖాన్(%బాష్ఝుష్త్రతీబఎష్త్ర ఖష్ఝుఅ%) అయిపోండి" అని 'కుచ్ కుచ్ హోతా హై' నటుడు తనదైన శైలిలో వివరించారు. 59 ఏళ్ల షారుఖ్ ఖాన్ ఇంకా మాట్లాడుతూ, "మీరు ఫాంటసీలో ఎప్పుడు తప్పిపోయినా, మీ పెదవులపై చిరునవ్వులు కనిపిస్తాయి. మీరు ఫాంటసీ ప్రపంచం నుంచి తిరిగి వచ్చినప్పుడు, మీ జీవితానికి జీవం పోయండి. కలలు అసంపూర్ణమైనవి, ఫాంటసీ సంపూర్ణమైనది. ఫాంటసీ అవసరం" అని ముగించారు.

## ఏపీ సీఎంని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న బండ్ల గణేష్..వైరల్ అవుతున్న ఫొటో



కమెడీయన్‌గా, నిర్మాతగా తెలుగు ప్రేక్షకులకి దగ్గరయ్యాడు బండ్ల గణేష్. పవన్ కళ్యాణ్ వీరభక్తుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఏదైన సభలో పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడమంటే గంటల తరబడి మాట్లాడుతుంటాడు. అయితే బండ్ల గణేష్ సినిమాలు తీసి చాలా కాలం అవుతోంది. చాలా గ్యాప్ తరువాత సరిలేరు నీకెవ్వరు అనే సినిమాలో వెరైటీ పాత్రలో కనిపించి మెప్పించాడు. అయితే ఆ పాత్రపై చాలా విమర్శలు రాగా, ఇంకోసారి అలాంటి పాత్రల జోలికి వెళ్లనని అన్నాడు. రాజకీయాలకు ఇక దూరం అని బండ్ల గణేష్ ప్రకటించిన మళ్లీ రాజకీయాలతోనే బిజీగా ఉంటున్నాడు. తాజాగా ఆయన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు.చంద్రబాబుకి వీరాభిమాని అయిన బండ్ల గణేష్ తాజాగా ఆయనని కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు.ఆ సమయంలో బండ్ల గణేష్ ముఖంలో సంతోషంతో పాటు కృతజ్ఞత స్పష్టంగా కనిపిస్తోంది.బండ్ల గణేష్ ఇటీవల మాట్లాడుతూ..ఏడేళ్లుగా అంతు చిక్కని పరిష్కారం ఒకటి చంద్రబాబు వలన నిమిషాల్లో సమసిపోయిందని.. ఆ పని రెండు రోజుల్లోనే పూర్తయ్యిందని.. అది చంద్రబాబు ఘనత అని ఇటీవల గణేష్ వెల్లడించిన సంగతి తెలిసిందే.తాను ఒక పెద్ద సమస్యలో చిక్కుకున్నప్పుడు ఓ వ్యక్తి తనని ఆదుకుంటానని చెప్పి హ్యాండ్ ఇచ్చాడు. ఆ సమయంలో నా భార్య చంద్రబాబు గారిని కలవమని సలహా ఇచ్చింది.నేను వెంటనే రాజగోపాల్ అన్నను సంప్రదించి ఆయన ద్వారా బాబుగారి అపాయింట్‌మెంట్ తీసుకున్నా. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లే ముందు ఆయన్ని కలిశాను. నా సమస్య విన్న వెంటనే ఆయన నన్ను సంబంధిత అధికారి దగ్గరకు పంపించారు. నమ్మండి నమ్మకపోండి, ఏడేళ్లుగా నాకు అంతుచిక్కని, సమస్య కేవలం నిమిషాల్లోనే సమసిపోయింది. ఆ పని కూడా రెండు రోజుల్లోనే పూర్తయింది అని బండ్ల గణేష్ ఆనాటి సంఘటనను చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకల సందర్భంగా పంచుకున్నారు.

## లావణ్య త్రిపాఠి ఆసక్తికర వీడియో షేర్



కొద్ది రోజుల క్రితం మెగా ఫ్యామిలీకి సంబంధించిన ప్రముఖ జంట వరుణ్ తేజ్ మరియు లావణ్య త్రిపాఠి తాము త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ శుభవార్త మెగా అభిమానుల మధ్య హర్షాతిరేకాలను రేపింది. మెగా వారసుడు వస్తాడా లేదా వారసురాలా అనే ఆసక్తి అభిమానుల్లో గట్టిగానే కనిపిస్తోంది.భార్య కోసం స్వయంగా పిజ్జా చేసిన వరుణ్ తేజ్ప్రెగ్నెంట్‌గా ఉన్న భార్య లావణ్య త్రిపాఠి కోసం వరుణ్ తేజ్ స్వయంగా కిచెన్‌లోకి అడుగుపెట్టి పిజ్జా తయారు చేసిన సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.తన కోసం భర్త పడుతున్న కష్టాన్ని వీడియో తీసి లావణ్య త్రిపాఠి షేర్ చేశారు. ఇక వరుణ్ తేజ్ చేసిన ఆ పిజ్జా అయితే చూస్తేనే యమ్మీ అని అనిపిస్తోంది. తన భార్యకు సేవలు చేసే సమయం ఇదే అని వరుణ్ తేజ్ ఇలా టేస్టీ టేస్టీ పిజ్జా చేసినట్టుగా కనిపిస్తోంది. భార్య కోసం వరుణ్ తేజ్ చాలానే కష్టపడుతున్నాడని, ఇంత ప్రేమించే భర్త దొరకడం లావణ్య అదృష్టం అని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.వరుణ్ తేజ్ సినీ ప్రయాణంవరుణ్ తేజ్ సినీ ప్రయాణంలో ఫిదా, తొలిప్రేమ వంటి సినిమాలు భారీ విజయాలను సాధించగా, ఇటీవలి కాలంలో ఆయనకు వాణిజ్య పరంగా సక్సెస్‌లు దక్కడం కాస్త తగ్గింది. అయితే మెగా ఫ్యామిలీలో కొత్త కథల్ని, ప్రయోగాల్ని చేసే హీరోగా వరుణ్ తేజ్‌కు మంచి పేరు ఉంది. ఇప్పుడు మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ ఓ తెలుగు, కొరియన్ మూవీని చేస్తుండగా, ఇది కామెడీ, థ్రిల్లర్‌గా ఉండనుందని సమాచారం.లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత ఆచితూచి ఎంపికలుపెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి సినిమా ఎంపికల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. పెళ్లి తర్వాత సతీ లీలావతి అనే మూవీని పూర్తి చేశారు. ఇటీవలే ఈ చిత్రం డబ్బింగ్ పనులు కూడా మొదలయ్యాయి. జూన్‌లో ఈ మూవీని విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. ఈ చిత్రంతో లావణ్య మళ్లీ తన నటనను నిరూపించుకుంటారని అభిమానులు ఆశిస్తున్నారు.

## 'హరిహర వీరమల్లు' విడుదల ఎప్పుడంటే?



పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' అభిమానుల కల నెరవేరే రోజు ఖరారుపవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ బడ్జెట్ పౌరాణిక-చారిత్రాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' విడుదల తేది అధికారికంగా ఖరారైంది. జూన్ 12న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని చిత్రబృందం ప్రకటించింది. కొంతకాలంగా రాజకీయాలకు పెద్దపీట వేసిన పవన్ కళ్యాణ్, సిల్వర్ స్క్రీన్‌పై మళ్లీ ఓ మేటి యోధుడి పాత్రలో ప్రేక్షకులను ఆకట్టించేందుకు సిద్ధమవుతున్నారు.పవన్ కళ్యాణ్ ఈ చిత్రంలో హరిహర వీరమల్లు అనే ధైర్యవంతుడైన యోధుడి పాత్రలో కనిపించనున్నారు. మొఘలాయిల దండయాత్రలు, ప్రజలపై అన్యాయ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన యోధుని కథ ఆధారంగా రూపొందిన ఈ చిత్ర కథాంశం, పవన్ బలం మరియు భావప్రకాశానికి అనుకూలంగా ఉండటంతో, ప్రేక్షకుల అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. గత కొన్నేళ్లుగా పూర్తిగా రాజకీయాల్లో నిమగ్నమైన పవన్ నుంచి




ఇటువంటి గ్రాండ్ విజువల్స్‌తో కూడిన సినిమా రావడం అభిమానులకు పండగలా మారింది.శరవేగంగా సాగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ విజువల్ వండర్‌గా తీర్చిదిద్దే యత్నంప్రస్తుతం 'హరిహర వీరమల్లు' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఊపందుకున్నాయి. వీఎఫ్ఎక్స్ (%ఎఖీశ%), డబ్బింగ్, సౌండ్ డిజైనింగ్ వంటి కీలక అంశాలను ఫినిషింగ్ స్టేజ్‌లోకి తీసుకువచ్చారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా రూపొందించిన గ్రాఫిక్స్, సెట్స్ పరిశ్రమకు ఒక దిశానిర్దేశకంగా నిలిచేలా ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పాటలు సంగీత ప్రియుల మనసులను గెలుచుకోవడమే కాకుండా, సినిమాపై ఉన్న ఆసక్తిని మరో స్థాయికి తీసుకెళ్లాయి. త్వరలో విడుదల కానున్న మూడవ పాటతో పాటు, అధికారిక ట్రైలర్ ఈ హైప్‌ను ఆకాశానికెత్తే అవకాశం ఉంది.టెక్నికల్ టాలెంట్, స్టార్ కాస్టింగ్ ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, చివరి దశలో సినిమాను అత్యున్నత ప్రమాణాలతో అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎం.ఎం. కీరవాణి అందిస్తున్న సంగీతం ఇప్పటికే ఆకట్టుకుంటుండగా, ఫేమస్ సినిమాటోగ్రఫర్ మనోజ్ పరమహంస, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి అందించే విజువల్స్ ఈ సినిమాకు ప్రాణం పోస్తాయని చెప్పడం అతిశయోక్తి కాదుఇక కథానాయకుడిగా పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా సందడి చేయనున్నారు. మరోవైపు, బాలీవుడ్ యాక్షన్ హీరో బాబీ డియోల్ మొఘల్ చక్రవర్తిగా ప్రతినాయక పాత్రలో కనిపించనున్నాడు. సత్యరాజ్, జిష్షు సేన్‌గుప్తా వంటి నటులు కీలక పాత్రల్లో కనిపిస్తూ సినిమాకు బలాన్ని చేకూర్చనున్నారు. ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. దయాకర్ రావు నిర్మించగా, ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు.పాన్ ఇండియా స్థాయిలో విడుదల రికార్డుల కోసం రెడీతెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. పవన్ కళ్యాణ్ బిజీ రాజకీయ జీవితం మధ్య చేసిన ఈ సినిమా, అభిమానుల కోసం ఆయన ఇచ్చిన బహుమతి అనేలా నిలవబోతోంది. సమ్మర్ చివరిలో విడుదలవుతున్న ఈ చిత్రం, సెలవుల్లో థియేటర్లకు రద్దీను తెచ్చేలా ఉంటుందని, బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు నమోదు చేయబోతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## పనిలో శ్రద్ధ చూపితే సమస్యలన్నీ సమసిపోతాయి:అమితాబ్ బచ్చన్



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఎప్పటికప్పుడు తన జీవితంలో ఎదురయ్యే అనుభవాలను, ఆలోచనలను తన బ్లాగ్ ద్వారా అభిమానులతో పంచుకుంటుంటారు. ఆయనను అభిమానులు "బిగ్ బీ"గా పిలుస్తారు. మే 15న రాసిన తాజా బ్లాగ్‌లో, జీవితంలో పని పట్ల దృఢమైన దృక్కోణం ఎలా విజయానికి దారి తీస్తుందన్న అంశాన్ని వివరించారు. "పనిలో లీనమైనప్పుడు.. అన్నీ దానంతట అవే సర్దుకుంటాయి ఈ రోజు నాకు అలాగే జరిగింది," అని బిగ్ బీ పేర్కొన్నారు.తాజా బ్లాగ్‌లో ఆయన మరో ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. కొంత విరామం తర్వాత తాను మళ్లీ సినిమా పనులతో బిజీగా మారినట్లు అమితాబ్ తెలిపారు. "మళ్లీ పనిలో పడ్డాను యాక్షన్‌కు ముందు కాస్త విరామం అంతే. ఇప్పుడు మళ్లీ ఫ్రంట్ లైన్‌లో ఉన్నాను. ఇంకా ముందుంది" అంటూ తన ప్రస్తుత షెడ్యూల్ గురించి వివరించారు. అమితాబ్ తన వ్యక్తిగత, వృత్తిపరమైన విషయాలను ఎప్పటికప్పుడు తన విస్తారిత కుటుంబం అని పిలుచుకునే అభిమానులతో పంచుకోవడం తెలిసిందే.'వెట్టయాన్'లో పంచుకున్న స్క్రీన్అమితాబ్ బచ్చన్ చివరిసారిగా తెరపై కనిపించిన చిత్రం 'వెట్టయాన్' (2024). ఈ యాక్షన్ డ్రామా చిత్రానికి టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యపాత్రలో నటించగా, అమితాబ్ కీలకమైన పాత్రలో కనిపించారు. ఒక ఉపాధ్యాయుడి హత్య కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు ఎన్‌కౌంటర్‌లో అనుకోకుండా ఒక అమాయకుడిని కాల్చి చంపే పాత్ర అది. అమితాబ్ పాత్ర కూడా సినిమాలో మానవీయ విలువలను ప్రతిబింబించేలా, న్యాయబద్ధంగా వ్యవహరించే ఒక మేధావి పాత్రగా నిలిచింది. సినిమా విడుదల తర్వాత విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది.

## 'రామాయణ'లో కాజల్ అగర్వాల్



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు.నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి.కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్ఠాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు.నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339